News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :209 | ఖమ్మం | శనివారం , సెప్టెంబర్ 13, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# డివైడర్ దాటి.. మృత్యువులా దూసుకొచ్చి..

- ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన ట్రాలీ
- ఆ వెంటనే ఢీకొన్న మరో లారీ
- చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం
- ట్రాలీ డ్రైవర్ సహా ఏడుగురి మృతి
- 33 మందికి గాయాలు

వివరాలు 2లో..

చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం మొగిలి ఘాట్‌లో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఘటనా స్థలిలోనే ఏడుగురు దుర్మరణం చెందగా, 33 మంది గాయపడ్డారు. అలిపిరి డిపోకు చెందిన ఆర్టీసీ సప్తగిరి బస్సు సుమారు 45 మంది ప్రయాణికులతో మధ్యాహ్నం తిరుమల నుంచి బెంగళూరుకు బయల్దేరింది. మొగిలి ఘాట్ వద్దకు చేరుకున్న సమయంలో బెంగళూరు నుంచి బంగారుపాళ్యానికి ఇనుప కమ్మీలు వేసుకుని వస్తోన్న ట్రాలీ




# టెన్షన్.. టెన్షన్

## అరెకపూడి గాంధీ ఇంటి దగ్గర బీఆర్ఎస్ నిరసన



- చొచ్చుకు వెళ్లేందుకు కార్యకర్తల యత్నం
- గులాబీ శాసన సభ్యుల హౌస్ అరెస్టు
- కుత్బుల్లాపూర్ లో కౌశిక్ రెడ్డి, శంభీపూర్ రాజు
- గాంధీ ఇంటికి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఇంటి వద్ద టెన్షన్ నెలకొంది. బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆయన ఇంటికి చేరుకొని లోనికి చొచ్చుకు వెళ్లేందుకు యత్నించారు. ఈ సందర్భంగా గాంధీకి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు ఆందోళనకారులను అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. ఇవాళ గాంధీ నివాసంలో పార్టీ జిల్లా స్థాయి కార్యకర్తల విస్తృత సమావేశం నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది.

వివరాలు 2లో..

# ఢిల్లీ చేరుకున్న సీఎం చంద్రబాబు



- ఈ సాయంత్రం గన్నవరం నుంచి ఢిల్లీ బయల్దేరిన చంద్రబాబు
- ఎయిర్ పోర్టులో స్వాగతం పలికిన పార్టీ వర్గాలు
- సీతారాం ఏచూరి భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఏపీ సీఎం

వివరాలు 2లో..

# షరతులు లేకుండా సాయం చేయండి

- అంచనాలను మించి వరద నష్టాలు
- ఎన్డీఆర్ఎఫ్ నిధుల వినియోగ నిబంధనలు సవరించాలి
- మున్నేరు వరద నివారణకు రక్షణ గోడతో శాశ్వత పరిష్కారం
- అందుకు అవసరమైన నిధులు కేంద్రం కేటాయించాలి
- కేంద్ర అధికారుల బృందంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో అపార నష్టం సంభవించిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వివిధ శాఖల నుంచి ఇప్పటివరకు అందిన అంచనాల ప్రకారం రూ. 10,320 కోట్ల నష్టం వాటిల్లిందని, పూర్తి వివరాలు ఇంకా రావాల్సి ఉందన్నారు. వేలాది ఇళ్లు దెబ్బతిన్నాయని, లక్షలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని.. తనతో పాటు మంత్రులు, అధికారులు అప్రమత్తంగా వ్యవహరించడంతో భారీగా ప్రాణనష్టం తగ్గిందని చెప్పారు. రాష్ట్రంలో వరదలతో వాటిల్లిన నష్టాన్ని పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర అధికారుల బృందంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం సచివాలయంలో సమావేశమయ్యారు. పంట పొలాల్లో బండ రాళ్లు, కంకర, మట్టి మేటలు వేయడంతో.. రైతులు కోలుకోలేనంత నష్టపోయారని బృందానికి తెలిపారు. చాలాచోట్ల రహదారులు, రోడ్లు, కల్వర్టులు, చెరువులు




కొట్టుకుపోవడంతో నష్టం అంచనాలను మించిపోయిందని వివరించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి షరతులు లేకుండా తెలంగాణకు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తిచేశారు. విపత్తు నిధుల వినియోగం విషయంలో కేంద్రం అమలు చేస్తున్న కఠినమైన నిబంధనలు సడలించాలని ఆయన కోరారు. ఇప్పుడున్న నిబంధనలు చూస్తే

వివరాలు 2లో..

# మంగళగిరిలో కరెన్సీ గణేశుడికి మంత్రి నారా లోకేశ్ పూజలు

- కొనసాగుతున్న వినాయకచవితి నవరాత్రులు
- మంగళగిరిలో మెయిన్ బజార్ వద్ద గణేశ్ మండపం ఏర్పాటు చేసిన ఆర్యవైశ్యులు
- రూ.2.3 కోట్ల కరెన్సీ నోట్లతో విగ్రహాలంకరణ
- తొలి హారతి ఇచ్చిన నారా లోకేశ్




వివరాలు 2లో..

# ఇంకా ఓ కొలిక్కిరాని బోట్ల తొలగింపు ప్రక్రియ

- ప్రకాశం బ్యారేజి వద్ద గేట్లను ఢీకొని చిక్కుకుపోయిన బోట్లు
- ఒక్కో బోటు బరువు 40 టన్నులు
- బోట్లను ఒకదానికొకటి కలిపి కట్టేసిన వైనం
- అధికారులకు సవాల్ గా మారిన తొలగింపు ప్రక్రియ

వివరాలు 2లో..



# కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు షరతులతో కూడిన బెయిల్



- మద్యం పాలసీలో సీబీఐ కేసులో బెయిల్ మంజూరు
- సుదీర్ఘ జైలు శిక్ష వ్యక్తిగత స్వేచ్ఛను హరించడమేనన్న సుప్రీంకోర్టు
- మద్యం పాలసీ కేసు గురించి మాట్లాడవద్దని షరతు
- తీహార్ జైలు నుంచి కేజ్రీవాల్ విడుదలకు కోర్టు ఆదేశాలు
- బెయిల్ బాండ్లను ఆమోదించిన కోర్టు
- రూ.10 లక్షల బెయిల్ బాండ్లను సమర్పించిన కేజ్రీవాల్
- కేజ్రీవాల్‌కు షరతులతో కూడిన బెయిల్ ఇచ్చిన సుప్రీంకోర్టు

వివరాలు 2లో..

# పిఠాపురం నియోజకవర్గంలో మాజీ సీఎం జగన్ పర్యటన




- తన హావభావాలతో నవ్వులు పూయించిన జగన్...
- కూటమి ప్రభుత్వంపై వ్యంగ్యం
- తల్లికి వందనం, మహాలక్ష్మి పథకాల నేపథ్యంలో సెటైర్లు

వివరాలు 2లో..

# టీసులు ఇవ్వకుండా చర్యలా?

- ఇతర శాఖల అనుమతులను పట్టించుకోరా??
- హైడ్రా తీరుపై హైకోర్టు వ్యాఖ్యలు
- జీవో 99 జారీపై వివరణ ఇవ్వాలని ప్రభుత్వానికి ఆదేశం



ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా చెరువుల్లో అక్రమ నిర్మాణాల పేరుతో కూల్చివేతలు చేపడుతున్న హైడ్రా తీరుపై శుక్రవారం హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇతర ప్రభుత్వ శాఖలు అనుమతులు ఇచ్చాక నిర్మించుకున్నవాటిని ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా,

వివరాలు 2లో..

# 14 ఏళ్ల ఉద్యమంలో కూడా ఇలాంటి అనిచివేత చూడలేదు



ఎమ్మెల్యేలు అరికపూడి గాంధీ, పాడి కౌశిక్ రెడ్డిల మధ్య వివాదం ముదురుతుంది. కాంగ్రెస్, బీఆర్ ఎస్ ఇరు పార్టీ నేతలు పరస్పరం విమర్శించుకుంటున్నారు. బీఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు రాష్ట్రంలో పరిస్థితులపై శుక్రవారం మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పాయని

వివరాలు 2లో..

# ఆంధ్రా-తెలంగాణ అంటావా... ఇది నీ బాబు సంపాదించిన తెలంగాణనా?

## కౌశిక్ రెడ్డిపై అరికెపూడి గాంధీ నిప్పులు

- కౌశిక్ రెడ్డి ప్రాంతీయ విభేదాలు తీసుకువచ్చారని మండిపాటు
- కౌశిక్ రెడ్డి మహిళలను అవమానించేలా మాట్లాడారన్న గాంధీ
- కౌశిక్ రెడ్డి ఇంటికి వెళితే రాళ్లు, పూలకుండీలు విసిరారని ఆరోపణ
- కేసీఆర్ అంటే ఇప్పటికీ గౌరవం ఉందన్న అరికెపూడి గాంధీ



వివరాలు 2లో..

# ఆంధ్రా-తెలంగాణ అంటావా... ఇది నీ బాబు సంపాదించిన తెలంగాణనా?

ఆంధ్రా, తెలంగాణ అంటూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రాంతీయ విభేదాలు తీసుకువచ్చారని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మండిపడ్డారు. ఆయన ఈరోజు మధ్యాహ్నం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తన ఇంటికి వచ్చి జెండా ఎగురవేస్తానని కౌశిక్ రెడ్డి చెప్పారని, కానీ ప్రాంతీయ విభేదాలు తీసుకువచ్చే వ్యక్తితో తాను కలిస్తే తాను కూడా కౌశిక్ రెడ్డి లాంటి వాడినని సమాజం భావిస్తుందన్నారు. అయినప్పటికీ తాను కౌశిక్ రెడ్డిని తన ఇంటికి ఆహ్వానించానని... కానీ ఆయన రాలేదన్నారు. తానే అతని ఇంటికి వెళితే దాడి చేశారని ఆరోపించారు.

తనను వదిలిపెట్టేది లేదని కౌశిక్ రెడ్డి అంటున్నారని, కానీ నీ అయ్య జాగీరా... ఈ తెలంగాణ నీ బాబు సంపాదించిందా? అని మండిపడ్డారు. కౌశిక్ రెడ్డి నిక్కర్ వేసుకోని రోజుల్లో తాను హైదరాబాద్ వచ్చానన్నారు. ఒక జూనియర్ ఎమ్మెల్యే తనలాంటి సీనియర్ ఎమ్మెల్యేపై ఇష్టారీతిన మాట్లాడటం సరికాదన్నారు. నాతో మాట్లాడేందుకు బీఆర్ఎస్‌లో నాయకులే లేరా? అని ప్రశ్నించారు. నాతో మాట్లాడేందుకు కౌశిక్ రెడ్డికి పదవి ఇచ్చిందా? అని ఎద్దేవా చేశారు. కౌశిక్ రెడ్డి రౌడీయిజం దేనికో చెప్పాలన్నారు.

కౌశిక్ రెడ్డి తన తీరును మార్చుకొని... క్రమశిక్షణతో ఎదగాలని సూచించారు. ఆంధ్రా, తెలంగాణ అనకుండా... నోరు మూసుకొని... రాష్ట్రం ఎదగడానికి సహకరించాలని కోరారు. చీరలు, గాజులు అంటూ మాట్లాడటం కాదని, తల్లి వద్ద కూర్చొని చరిత్ర వినాలని సూచించారు. ఇష్టారీతిన మాట్లాడవద్దని ఒక మిత్రుడిగా సలహా ఇస్తున్నానన్నారు.

**ఆంధ్రా, తెలంగాణ కుటుంబ సభ్యులు**

తనది అక్రమ సంపాదన అని కౌశిక్ రెడ్డి అంటున్నారని, ఎక్కడో నిరూపించాలన్నారు. ఆయన రమ్మన్న చోటికి వెళతానని చెప్పారు. ఆంధ్రా, తెలంగాణ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి నీ నోరు మూయిస్తా అని హెచ్చరించారు. తన వెనుక ఎవరూ లేరని... ఎవరూ తనకు మాటలు నేర్పించలేదని కౌశిక్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. తాను తన నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం పని చేస్తున్నానన్నారు.

**కౌశిక్ రెడ్డి అందుకే గెలిచారు!**

ఈటల రాజేందర్ హుజూరాబాద్‌తో పాటు గజ్వేల్‌లోనూ పోటీ చేశారని, ఆయన రెండుచోట్ల పోటీ చేసినందువల్ల హుజూరాబాద్‌పై ఎక్కువగా దృష్టి పెట్టలేకపోవడంతో కౌశిక్ రెడ్డి గెలిచారన్నారు. అయినప్పటికీ గెలుపు గెలుపే అన్నారు. కానీ కౌశిక్ రెడ్డి నోటి దురద వల్ల తాను ఈరోజు బయటకు రావాల్సి వచ్చిందన్నారు. ప్రాంతీయ విభేదాలు తీసుకువచ్చి ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నిస్తావా? అని కౌశిక్ రెడ్డిపై ధ్వజమెత్తారు.

కౌశిక్ రెడ్డి ప్రజలు, మహిళలను అవమానించేలా మాట్లాడారని మండిపడ్డారు. ఆయన తన తీరును మార్చుకోవాలని హితవు పలికారు. కౌశిక్ రెడ్డి తనను రెచ్చగొట్టినందువల్లే ఆయనపై తాను విమర్శలు చేయాల్సి వచ్చిందన్నారు. తన ఇంటికి వచ్చి కండువా కప్పుతానని కౌశిక్ రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కానీ తాను ఆయన ఇంటికి వెళితే రాళ్లు రువ్వారు... పూలకుండీలు విసిరారని ఆరోపించారు. మా పైనే బీఆర్ఎస్ వాళ్లు దాడి చేశారు... మేం ఒక్కరిపై కూడా దాడి చేయలేదు అని స్పష్టం చేశారు.

**కేసీఆర్ అంటే ఇప్పటికీ గౌరవం**

కేసీఆర్ అంటే తనకు ఇప్పటికీ గౌరవం ఉందని అరికెపూడి గాంధీ అన్నారు. ఆయన తనను ఆదరించారని... ఆశీర్వదించారని వ్యాఖ్యానించారు. కానీ కౌశిక్ రెడ్డి వంటి చీడపురుగుతో పార్టీకి మచ్చ వస్తోందన్నారు. అధికారం కోల్పోయామని ఆవేశపడి మాట్లాడటం సరికాదన్నారు. కౌశిక్ రెడ్డి వల్ల కేసీఆర్ గొప్ప మనస్తత్వం, గతంలో ఆయన చేసిన మంచి పనులకు చెడ్డపేరు వస్తుందన్నారు. నోరు అదుపులో లేని మనిషిని ఊరిమీదకు వదిలేశారన్నారు.

# డివైడర్ దాటి.. మృత్యువులా దూసుకొచ్చి..

- మొదటి పేజి తరువాయి

అదుపు తప్పి డివైడర్‌ను దాటి, ఇవతలి వైపునకు వచ్చి బస్సును బలంగా ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా బస్సు అపసవ్య దిశ (వెనక్కి)కు మళ్లింది. దాని వెనకాలే చిత్తూరు నుంచి పలమనేరుకు టైల్స్‌తో వెళ్తున్న లారీ.. బస్సు ముందు భాగాన్ని బలంగా తాకింది. క్షణాల వ్యవధిలో ట్రాలీ, లారీ ఢీకొనడంతో ప్రమాద తీవ్రత హెచ్చింది. బస్సు ముందుభాగంలో కూర్చున్న డ్రైవర్ సహా మరో ఐదుగురు ప్రయాణికులు మరణించారు. ఇనుప కమ్మీల కింద పడి ట్రాలీ డ్రైవర్ సైతం ప్రాణాలు విడిచారు. కొన్ని మృతదేహాలు రోడ్డుపై పడగా, మరికొన్ని బస్సులోనే చిక్కుకుపోయాయి. ఆర్టీసీ బస్సు నుజ్జునుజ్జయ్యింది.

ఎడమ వైపు మార్గంలో వెళ్లాల్సిన ట్రాలీ.. కుడివైపునకు వచ్చి ప్రమాదానికి కారణమైన తర్వాత రోడ్డు పక్కనున్న రెయిలింగ్‌ను దాటుకుని, పడిపోయింది. బాడీ నుంచి ఇంజిన్ విడిపోయి, కాలిపోయింది. మృతదేహాలు, క్షతగాత్రులను బయటకు తెచ్చే వీల్లేక పొక్లెయిన్లు తీసుకువచ్చి వాహనాలను పక్కకు తప్పించారు. చనిపోయిన వారిలో బస్సు డ్రైవర్ ఎస్.మనోహరన్ (56), తిరుపతి జిల్లా పాకాల మండలం కంబాలమిట్టకు చెందిన ఎ.విజయమ్మ (53), చిత్తూరు జిల్లా జంగాలపల్లెకు చెందిన శంకర్‌రెడ్డి, బంగారుపాళ్యం వాసి కులసాంబి, తెలంగాణలోని సిద్దిపేట జిల్లా వాసి బాలరాజు అలియాస్ రాజేంద్ర, మహారాష్ట్రలోని మహారాజ్‌గంజ్‌కు చెందిన హన్సికయాదవ్ (6), ఉత్తర్‌ప్రదేశ్‌లోని బలియాకు చెందిన ట్రాలీ డ్రైవర్ సోనుకుమార్ (31) ఉన్నారు. . క్షతగాత్రుల్లో 25 మందిని పలమనేరు ప్రాంతీయ ఆసుపత్రికి, తీవ్రగాయాలైన ఏడుగురిని చిత్తూరులోని జిల్లా వైద్యశాలకు, పరిస్థితి విషమంగా ఉన్న ఒకరిని వేలూరు సీఎంసీకి తరలించారు. కలెక్టర్ సుమిత్‌కుమార్, జేసీ విద్యాధరి, ఎస్పీ మణికంఠ, పలమనేరు డీఎస్పీ ప్రభాకర్, బంగారుపాళ్యం సీఐ కత్తి శ్రీనివాసులు ఘటనా స్థలానికి వచ్చి సహాయక చర్యలను పర్యవేక్షించారు. పలమనేరు ఆసుపత్రిలో బాధితులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిందని కలెక్టర్ వెల్లడించారు. ఒక ద్విచక్ర వాహనం కూడా దెబ్బతిందన్నారు.

**ప్రమాద స్థలంలో మృతదేహాలు**

**మొగిలి దారిలో ఆగని మరణ మృదంగం**

బెంగళూరు– చెన్నై జాతీయ రహదారి మార్గంలోని మొగిలి ఘాట్‌లో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. 2019 నవంబరు 8న ఒక ట్రాలీ అదుపు తప్పి ఆటోను ఢీకొట్టడంతో ఏకంగా 11 మంది చనిపోయారు. ఇక్కడ సగటున వారానికొక్కరు చొప్పున చనిపోతున్నారు. ఈ కనుమ మార్గంపై డ్రైవర్లకు అవగాహన లేకున్నా, అధిక వేగంతో వస్తూ, వాహనాలను అదుపు చేయలేక ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఈ ఘాట్‌లో తారుకు బదులు ప్రయోగాత్మకంగా సిమెంట్ రోడ్డు వేశారు. దానిపై బ్రేక్ వేసినా, వాహనాలు అదుపు తప్పుతున్నాయి. డివైడర్ తక్కువ ఎత్తులో ఉండటంతో భారీ వాహనాలు అదుపు తప్పి, ఆవలి వైపున వెళ్తున్న వాహనాలను ఢీకొడుతున్నాయి.

**గవర్నర్, సీఎం దిగ్భ్రాంతి**

ఈ ప్రమాదంపై గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలందించాలని చిత్తూరు జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ దుర్ఘటనపై సీఎం చంద్రబాబు అధికారులను ఆరా తీశారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సాయం గురించి తెలుసుకున్నారు. బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి చెందిన ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్.. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసాయం అందిస్తున్నామని వెల్లడించారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా రవాణా శాఖ పటిష్ఠ చర్యలు చేపట్టాలని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని, మృతుల కుటుంబాలను ఆదుకోవాలని మాజీ సీఎం జగన్ ప్రభుత్వాన్ని కోరారు.

# షరతులు లేకుండా సాయం చేయండి

- మొదటి పేజి తరువాయి

తెలంగాణ రాష్ట్రం మొత్తం మునిగిపోయినా.. అందుబాటులో ఉన్న ఎస్డీఆర్ఎఫ్ నిధులు రూ.1,350 కోట్లలో ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వం వాడుకునే పరిస్థితి లేదని ముఖ్యమంత్రి కేంద్ర అధికారుల బృందం దృష్టికి తీసుకెళ్లారు. ఒక కిలోమీటరు రోడ్డు దెబ్బతింటే.. కేవలం లక్ష రూపాయలు ఖర్చు చేయాలని నిర్ణయించారని, దీంతో తాత్కాలిక మరమ్మతులు కూడా చేపట్టే పరిస్థితి లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరిగిన నష్టంతో పాటు ఇక్కడ అమలులో ఉన్న ఎస్ఎస్ఆర్ రేట్ల వివరాలను కూడా కేంద్రానికి నివేదిస్తామని, వాటిని పరిశీలించి విపత్తు సాయం అందించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తిచేశారు. సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

**ఇళ్ల నిర్మాణానికి సాయం అందించాలి...**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "ఖమ్మం పట్టణంలో మున్నేరు వాగుతో ఉన్న వరద ముప్పును నివారించేందుకు రిటైనింగ్ వాల్ (రక్షణగోడ)ను నిర్మించడమే శాశ్వత పరిష్కారం. రాష్ట్ర ప్రభుత్వం తన వంతు నిధుల వాటాను భరించేందుకు సిద్ధంగా ఉంది. కేంద్రం తగినన్ని నిధులు కేటాయించాలి. రాకాసి తండా, సత్యనారాయణ తండాతో పాటు లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు సురక్షిత ప్రాంతాల్లో ఇళ్లను కేటాయిస్తాం. దీనికి అవసరమైన సాయం అందించాలని కేంద్రాన్ని కోరుతున్నాం. భవిష్యత్తులో వరదలు వచ్చినప్పుడు

తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు రాష్ట్రంలోని ప్రతి పోలీస్ బెటాలియన్‌లో ఎంపికచేసిన వంద మందికి శిక్షణను అందిస్తాం. వారికి అవసరమైన పరికరాలు, శిక్షణ, నైపుణ్యం నేర్పేందుకు ఎన్డీఆర్ఎఫ్ సాయం కోరుతున్నాం" అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. మేడారం అటవీ ప్రాంతంలో ఇటీవల చెట్లు నేలమట్టమైన సంఘటన గురించి సమావేశంలో చర్చకు వచ్చింది. కేంద్రం నుంచి నిపుణుల బృందాన్ని పంపి శాస్త్రీయంగా అధ్యయనం చేయించాలని ఆయన కోరారు. ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర అధికారులు రెండు బృందాలుగా ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల్లో వర్షాలు, వరదలతో దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించారు. ఎన్డీఎంఏ సలహాదారు కర్నల్ కేపీ సింగ్ సారథ్యంలోని కేంద్ర బృందంలో శాంతినాథ్ శివప్ప, మహేష్ కుమార్, నాయల్ కాన్సన్, రాకేష్ మీనా, శశివర్ధన్‌రెడ్డి తదితరులున్నారు.

**మానవీయ కోణంలో ఆదుకోండి : పొంగులేటి**

భారీ వరదలతో నష్టపోయినవారంతా సామాన్యులేనని.. కేంద్రం మానవీయ కోణంలో ఆదుకోవాలని రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు. సచివాలయంలోని తన కార్యాలయంలో ఆయన శుక్రవారం జాతీయ విపత్తు నిర్వహణ బృందంతో భేటీ అయ్యారు. జనం బాధలు, నష్టాన్ని దృష్టిలో పెట్టుకుని ఆపన్నహస్తం అందించేలా చూడాలని కోరారు.

# టీసులు ఇవ్వకుండా చర్యలా?

- మొదటి పేజి తరువాయి

వివరణ తీసుకోకుండా ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించింది. కోర్టుల్లో ఒకటి చెబుతూ బయట మరోలా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించింది. జీవో 99 చట్ట పరిధిపై వివరణ ఇవ్వాలంటూ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేస్తూ తెచ్చిన ఆ జీవో చట్టబద్ధతను సవాలు చేస్తూ హైదరాబాద్ నానక్‌రాంగూడకు చెందిన డి.లక్ష్మి పిటిషన్ దాఖలు చేశారు. దానిపై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. పిటిషనర్ న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్‌లోని సర్వే నం.119/21, 199/22లలో 19.27 ఎకరాల్లో హైడ్రా జోక్యం చేసుకోకుండా ఆదేశాలివ్వాలని కోరారు. "వ్యవసాయ పరికరాలు, కూలీల విశ్రాంతి కోసం కట్టిన నిర్మాణాలను ఈనెల 3న హైడ్రా ఎలాంటి నోటీసు ఇవ్వకుండా ఉదయం పోలీసు బలగాలతో వచ్చి కూల్చివేసింది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులున్నప్పటికీ పట్టించుకోలేదు. ప్రభుత్వం పరిపాలనాపరమైన చర్యల్లో భాగంగా జీవో 99 తెచ్చింది. ఇలాంటి ఉత్తర్వులు చట్టాలకు లోబడే ఉండాలి. చట్టాలకు విరుద్ధంగా ఇచ్చే పరిపాలనాపరమైన అధికారాలు చెల్లవు. ఈ జీవో ద్వారా జీహెచ్ఎంసీ అధికారాలను ప్రభుత్వం హైడ్రాకు అప్పగించింది. అది జీహెచ్ఎంసీ చట్టానికి విరుద్ధం. ఒక చట్టం కింద ఏర్పాటైన సంస్థకే అధికారాలుంటాయి. వాటిని బదలాయించాలంటే చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించాలి. ఏ చట్టం కింద ప్రభుత్వం హైడ్రాకు అపరిమిత అధికారాలను అప్పగించిందో తెలియడంలేదు" అని వివరించారు.

**హైకోర్టుకు కాటసాని భార్య...**

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లోని 9 ఎకరాల వ్యవసాయ భూమిలో ఉన్న షెడ్‌ను, కాంపౌండ్‌ను హైడ్రా కూల్చివేయడాన్ని సవాలు చేస్తూ వైకాపా మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి భార్య ఉమామహేశ్వరమ్మ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దానిపై జస్టిస్ టి.వినోద్‌కుమార్ శుక్రవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ న్యాయవాది వాదనలు వినిపిస్తూ... ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయంటూ పట్టా భూమిలో ఉన్న కాంపౌండ్, షెడ్‌లను సెప్టెంబరు 8న హైడ్రా అధికారులు కూల్చివేశారన్నారు. "ఎఫ్‌టీఎల్ పరిధిలో లేవంటూ గతంలో ఇరిగేషన్ అధికారులు నివేదిక ఇచ్చారు. మామిడి, జామ, దానిమ్మ, సీతఫలం వంటి మొక్కలను పెంచుతున్నాం. కాంపౌండ్ నిర్మించుకోవడానికి అనుమతించాలి" అని కోరారు. కాంపౌండ్ నిర్మాణానికి ఆదేశాలిచ్చేందుకు న్యాయమూర్తి నిరాకరించారు. అమీన్‌పూర్ చెరువు ప్రపంచంలోనే మొదటి జీవవైవిధ్యం ఉన్న చెరువుగా పేరొందిందని వ్యాఖ్యానించారు. 1970 నాటి చెరువుకు సంబంధించిన మ్యాప్‌ను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని పురపాలకశాఖ, నీటిపారుదలశాఖ తదితర విభాగాలకు నోటీసులు జారీ చేశారు. విచారణను అక్టోబరు 3వ తేదీకి వాయిదా వేశారు.

## మంగళగిరిలో కరెన్సీ గణేశుడికి మంత్రి నారా లోకేశ్ పూజలు

వినాయకచవితి నవరాత్రులు కొనసాగుతున్నాయి. తాజాగా, ఏపీ మంత్రి నారా లోకేశ్ ఇవాళ మంగళగిరి మెయిన్ బజార్ వద్ద ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో పూజలు చేశారు. ఈ మండపంలోని వినాయక విగ్రహానికి ఓ ప్రత్యేకత ఉంది. ఈ గణేశుడిని రూ.2.3 కోట్ల విలువైన కరెన్సీ నోట్లతో అలంకరించారు. ఈ కరెన్సీ గణేశ్ మండపాన్ని సందర్శించిన మంత్రి నారా లోకేశ్... గణలక్ష్మి, గణనాథుడికి తొలి హారతి ఇచ్చారు. ఈ గణేశ్ విగ్రహాన్ని మంగళగిరికి చెందిన ఆర్య వైశ్య సంఘాలు ఏర్పాటు చేశాయి.

## 14 ఏళ్ల ఉద్యమంలో కూడా ఇలాంటి అణిచివేత చూడలేదు

- మొదటి పేజి తరువాయి

హరీశ్ రావు అన్నారు. బీఆర్ఎస్ నాయకులను హౌస్ అరెస్ట్ చేస్తున్నారని హరీష్ రావు మండిపడ్డారు. 14 ఏళ్ల ఉద్యమంలో కూడా ఇలాంటి అణిచివేత చూడలేదన్నారు. అసలు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా అని హరీష్ రావు ప్రశ్నించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసేలా ప్రభుత్వం తీరు ఉందని మాజీ మంత్రి ఆరోపించారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటికి వస్తున్న గాంధీని ఎందుకు పోలీసులు హౌస్ అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు ఆయన.

బీఆర్ఎస్ నాయకులపై దాడులు చేయాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలను ఉసిగొలుపుతున్నారని చెప్పారు. ఖమ్మంలో బీఆర్ఎస్ నేతలపై దాడి చేసిన వారికి రాచమర్యాదలు చేశారు. గతంలో పోలీసులను తిట్టిన చరిత్ర రేవంత్ రెడ్డిది అని హరీష్ రావు చెప్పారు. ఈ దాడులు అన్నింటికీ సీఎం రేవంత్ రెడ్డి వ్యవహార శైలియే కారణమని.. ఇది స్పష్టంగా రేవంత్ రెడ్డి అజెండా అని అర్థమౌతుందన్నారు. డీజీపీ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు మాజీ మంత్రి. కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారాయన.

## టెన్షన్.. టెన్షన్ అరెకపూడి గాంధీ ఇంటి దగ్గర బీఆర్ఎస్ నిరసన

- మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో గాంధీ నివాసానికి బయల్దేరిన ఎమ్మెల్యేలను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. జిల్లాల నుంచి ఎవరూ రాకుండా ఎక్కడికక్కడ అరెస్టు చేశారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కుత్బుల్లాపూర్ లో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఇంటికి వెళ్లారు. అక్కడి నుంచి గాంధీ ఇంటికి బయల్దేరేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. తాము గాంధీని శాలువతో సన్మానిస్తామని తెలిపినా పోలీసులు వినలేదు. దీంతో కాసేపు ఉద్రిక్త పరిస్తితి నెలకొంది.

## ఢిల్లీ చేరుకున్న సీఎం చంద్రబాబు

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సాయంత్రం గన్నవరం నుంచి ఢిల్లీ బయల్దేరారు. ఆయన కొద్దిసేపటి కిందట హస్తినలో అడుగుపెట్టారు. ఢిల్లీ ఎయిర్ పోర్టులో ఆయనకు పార్టీ వర్గాలు స్వాగతం పలికాయి. అనంతరం, జేఎన్ యూలో కమ్యూనిస్టు అగ్రనేత సీతారాం ఏచూరి భౌతికకాయానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాగా, చంద్రబాబు ఈ రాత్రికి ఢిల్లీలోనే బస చేయనున్నారు. రేపు రాష్ట్రానికి తిరిగిరానున్నారు.

## ఇంకా ఓ కొలిక్కిరాని బోట్ల తొలగింపు ప్రక్రియ

ప్రకాశం బ్యారేజి వద్ద బోట్ల తొలగింపు ప్రక్రియలో ఏమంత పురోగతి కనిపించలేదు. బరువైన లోహంతో తయారు చేసిన ఆ భారీ బోట్లను తొలగించడం అధికారులకు సవాల్ గా మారింది. ప్రకాశం బ్యారేజి గేట్ల వద్ద చిక్కుకుపోయిన బోట్లను వెలుపలికి తీసుకువచ్చేందుకు గత మూడ్రోజులుగా అధికారులు, డైవింగ్ టీమ్ తీవ్రంగా శ్రమిస్తున్నప్పటికీ ఫలితం కనిపించడంలేదు. ఈ బోట్ల తొలగింపు చర్యల్లో కాకినాడ అబ్బులు బృందం కూడా పాలుపంచుకుంటోంది. ఒక్కో బోటు బరువు 40 టన్నులు కాగా... ఇతర బోట్లతో ఒకదానికొకటి కలిపి కట్టేయడంతో వాటిని కదిలించడం అత్యంత ప్రయాసగా మారింది. గేట్ల వద్ద చిక్కుకున్న బోట్లను మరో భారీ బోటుతో లాగేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. అయితే, గేటు నుంచి 10 అడుగులు కదిలాక ఒక బోటు బోల్తాపడి ఇసుకలో చిక్కుకుపోవడంతో తీవ్ర నిరాశ తప్పలేదు. బోల్తాపడిన బోటును క్రేన్లు, లిఫ్టులతో పైకి లేపేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దాంతో, బోట్ల తొలగింపు చర్యలను అధికారులు ఇవాళ్టికి నిలిపివేశారు. రేపు బోటుకు బలమైన తాళ్లు, కొక్కేలు కట్టి బయటికి లాగాలని నిర్ణయించారు.

## కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు షరతులతో కూడిన బెయిల్

:ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. కేజ్రీవాల్ సమర్పించిన బెయిల్ బాండ్లను రౌస్ అవెన్యూ కోర్టు ఆమోదించింది. ఆయనను విడుదల చేయాలని తీహార్ జైలు అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు కేజ్రీవాల్‌కు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. రెండు పూచీకత్తులతో పాటు రూ.10 లక్షల బెయిల్ బాండ్లను ఇవ్వాలని ఆదేశించింది. అలాగే ఢిల్లీ మద్యం పాలసీ కేసు విచారణలో ఉన్నందున... ఈ కేసు గురించి ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని ఆదేశించింది. కేజ్రీవాల్‌కు బెయిల్ రావడంపై ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు స్పందించారు. ఇంతకాలం ఆమ్ ఆద్మీ కుటుంబ సభ్యులు గట్టిగా నిలబడ్డారని, అందుకు ధన్యవాదాలు అని కేజ్రీవాల్ అర్ధాంగి సునీతా కేజ్రీవాల్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. అరవింద్ కేజ్రీవాల్ వంటి నిజాయతీపరుడు, దేశభక్తి కలిగిన నేత మరొకరు లేరని రుజువైందని మనీశ్ సిసోడియా పేర్కొన్నారు. ఆయన అరెస్టుకు బీజేపీ కుట్రలు చేసిందని ఆరోపించారు.

ప్రజల జీవితాలను మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్న వ్యక్తిని జైల్లో పెట్టారని మండిపడ్డారు. కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు బెయిల్ ఇచ్చిన సందర్భంగా తాను న్యాయస్థానానికి, రాజ్యాంగానికి, అంబేడ్కర్‌కు సెల్యూట్ చేస్తున్నానన్నారు. కేజ్రీవాల్‌కు బెయిల్ వచ్చిన నేపథ్యంలో తమ పార్టీ మరింత పుంజుకుంటుందని ఆ పార్టీ నేత రాఘవ్ ఛద్దా అన్నారు. ఈరోజు ఢిల్లీలో, దేశంలో ఎంతో సంతోషం కనిపిస్తోందన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కేజ్రీవాల్ పార్టీకి నాయకత్వం వహిస్తారన్నారు.

## పిఠాపురం నియోజకవర్గంలో మాజీ సీఎం జగన్ పర్యటన

మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు జగన్ పిఠాపురం నియోజవకర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. పథకాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. రైతుకు రూ.20 వేలు ఇస్తామన్నారు... ఏమైంది? అని ప్రశ్నించారు. తల్లికి వందనం కింద పిల్లలకు రూ.15 వేలు చొప్పున ఇస్తామన్నారని, దీని పరిస్థితి ఏమైంది? అని నిలదీశారు. ఈ సందర్భంగా తన హావభావాలతో జగన్ నవ్వులు పూయించారు. చిట్టి తల్లీ ఇటు రామ్మా... నీకు పదిహేను వేలు, నీ తమ్ముడికి పదిహేను వేలు, నీ చెల్లెలికి పదిహేను వేలు... సంతోషమా అని చంద్రబాబు చెప్పేవారని జగన్ వ్యంగ్యం ప్రదర్శించారు. అదే జగన్ అయితే ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాడని, చంద్రబాబు మాత్రం సూపర్-6లో మాత్రమే చెబుతాడని జగన్ విమర్శించారు. పిల్లలను, అక్కచెల్లెమ్మలను మోసం చేశాడని అన్నారు. ఇక, పిఠాపురం ఎమ్మెల్యే, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేరును కూడా జగన్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. వరద బాధితులను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, ప్రభుత్వం ఫొటోలకు మాత్రమే పరిమితవుతోందని విమర్శించారు. "చంద్రబాబు అనే వ్యక్తి పూర్తిగా డ్రామా ఆర్టిస్ట్ అయిపోయాడు. పవన్ కల్యాణ్ సినిమాల్లోనే స్టార్... ఇక్కడ కాదు. పాపం, ఆయన కొత్తగా వచ్చాడు... ఆయనకేమీ తెలియదు. కానీ చంద్రబాబు మాత్రం పవన్ కల్యాణ్ ను మించిపోయాడు. ఆయన సినిమా ఆర్టిస్ట్ అయితే ఈయన డ్రామా ఆర్టిస్ట్" అని జగన్ వ్యాఖ్యానించారు.

# ప్రజాపాలన పేరుతో ప్రతిపక్ష ఎమ్మెల్యేల పై దాడులు.

- మీ పాలన మీద నమ్మకం ఉంటె రాజీనామా చేపించండి..
- అభివృద్ధి కోసం తెల్లం పార్టీ మారితే తెచ్చిన అభివృద్ధి నిధులు ఏమిటో చెప్పాలి...
- రేగా కాంతారావు మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షులు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),సెప్టెంబర్ 13,** కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ గూ%శీ%డాలు చేసిన దాడిని తీవ్రంగా కండిస్తున్నాను ఇది అప్రజాస్వామ్యం ఇది పిరికిపందల చర్య దమ్ముంటే రాజీనామా చేసి మాట్లాడాలి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయి కాలేదని దేవుని కండువా అని మాట్లాడటం ఇంతకన్నా దుర్మార్గం ఏమన్నా ఉందా సిగ్గుచేటు అని మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు..

మొన్న మాజీ మంత్రి హరీష్ రావు ఇంటిపైన దాడి ... ఖమ్మం వరద బాధితులను పరామర్శించడానికి వస్తే కారు పైన దాడి చేసిన కాంగ్రెస్ గుండాల పైన ఎందుకు చట్టప్రకారం చర్య తీసుకోలేదు సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి. పథకం ప్రకారం బి ఆర్ ఎస్ నాయకులపై దాడిచేసుదు సిగ్గుమాలిన పని దీనికి కాంగ్రెస్ నాయకులు సిగ్గుపడాలి. దాడులు మాకు చేతకాక కాదు మానాయకుడు ఆదేశిస్తే అగ్నిగుండమే ఈ సిగ్గుమాలిన పనుల వలన హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ తగ్గుతుంది. అల్లర్లు జరుగుతే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయా పది సంవత్సరాలు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ మళ్లీ కాంగ్రెస్ కుట్రలకు బలవుతుంది శాంతి భద్రతలు కాపాడలేని ప్రజాపాలన ఎందుకు ఇది రాష్ట్ర భవిషత్ కు మంచిది కాదు ...

ఈ కాంగ్రెస్ గుండాల దాడులన్ని సీఎం రేవంత్ రెడ్డి కనుసన్నల్లోనే జరుగుచున్నాయి సీఎం బేషరతుగా క్షమాపణ చెప్పాలి. రాష్ట్ర భవిషత్ కాంగ్రెస్ నాయకుల చేతిలో మల్లోసారి బలపుతుంటే చూస్తూ ఊరుకోం తగిన గుణపాఠం ప్రజాక్షేత్రంలో తెల్చుకుంటాము సీఎంకి దమ్ముంటే పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యే లను రాజీనామా చేపించి మళ్లీ గెలవండి చూద్దాం ...

అధికారం ఎవరికీ సొత్తుకాదు భవిషత్ బీ ఆర్ ఎస్ పార్టీ దే దమ్ముంటే రాజీనామా చేపియ్యండి తేల్చుకుందాం ... మీ తాటాకు చప్పుళ్లకు బి ఆర్ ఎస్ బయపడదు ప్రజాక్షేత్రంలో దేన్నైనా ఎదుర్కొనుటకు సిద్దంగా ఉన్నామని అన్నారు. అభివృద్ధి కోసం తెల్లం వెంకట్రావు పార్టీ మారితే నియోజకవర్గ అభివృద్ధికి ఏమి నిధులు తెచ్చారో ప్రజలకు బహిరంగంగా తెలియపచాలని అన్నారు.. ఈ సమావేశంలో రావులపల్లి రాంప్రసాద్. మనే రామకృష్ణ. గోడవర్తి నర్సింహమూర్తి. సాగి శ్రీనివాసరాజు.ఆకోజు సునీల్ కుమార్. ఉడత రమేష్. దానియేలు ప్రదీప్. యువరాజు. ఐనాల రామకృష్ణ. ప్రకాష్. అనిల్ నాగరాజు. రాణి. ఏడుకొండలు తదితరులు ఉన్నారు

## చేగుంట బీఆర్ఎస్ నేతలు ముందస్తు అరెస్ట్

**చేగుంట సెప్టెంబర్ 14 ( సీ కే )**





చేగుంట మండల్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో శుక్రవారం 13.09.2024 నాడు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ నేడు సీపీ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో
చేగుంట మండలము లో బిఆర్ఎస్ పార్టీ నేతలనూ ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు

లిబీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణరెడ్డిని మాజి జడ్పిటిసిమోదం శ్రీనివాస్ ని .తాజా మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు మంచిక ట్ల శ్రీనివాస్ ని .మరియూ చేగుంట పట్టణ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు యాదగిరిని ఇబ్రహీంపూర్ సర్పంచ్ దొరగొల్ల రాములు మక్కరాజ్ పేట మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ని.డిష్ రాజు ని .సీనియర్ నాయకులనూ ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

## షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ హౌజ్ అరెస్ట్..



**సి కే న్యూస్ :సెప్టెంబర్ 13:**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ను కేశంపేట పోలీసులు శుక్రవారం హౌస్ అరెస్ట్ చేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మధ్య చెలరేగిన వివాదం నేపథ్యంలో నేడు గాంధీ ఇంటి ముట్టడికి పిలుపునిచ్చిన సందర్భంగా పోలీసులు బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ స్వగ్రామమైన కేశంపేట మండలం ఎక్లాస్ ఖాన్ పేట గ్రామములో పోలీసులు ఆయనను గృహ నిర్బంధం చేశారు.


## ఆఫీసర్స్ కాలనీ గణ నాధుని దర్శించుకున్న ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి



**సి కే న్యూస్ :షాద్ నగర్** షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డ్ ఆఫీసర్స్ కాలనీ శ్రీ అవార్ ఆంజనేయ స్వామి గుడి ఆవరణలోని శ్రీ గణనాధుని ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నగర్ కుంట నవీన్ రెడ్డి దర్శించుకోవడం జరిగింది. శ్రీ గణనాధుని ఆశీస్సులు ఈ కాలనీవాసులపై ఉండాలని ఆ గణనాధుని కోరుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ వార్డ్ కౌన్సిలర్ చెట్ల పావని నరసింహులు,ఈశ్వర్, విశ్వనాథం, చెట్ల శంకర్, జుట్టు రాజు,జుట్టు నరసింహ,సునీల్ రెడ్డి తదితరులుఉన్నారు..

# హైడ్రాతో హైరాన్ అవుతున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

- హరీష్ రావు మళ్లీ డ్రామాలు షూరు చేసిండు
- కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు
- బిఆర్ఎస్ పార్టీ 2014 నుండి 2023 వరకు 38 మంది ఎమ్మెల్యేలను లాక్కున్నది నిజం కాదా
- పార్టీ ఫిరాయింపుల గురించి బిఆర్ఎస్ మాట్లాడితే ప్రజలు నవ్వుకుంటున్నారు
- మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని 7 లక్షల కోట్లు అప్పుల్లో బిఆర్ఎస్ చేస్తే ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతు ఆరు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నది కాంగ్రెస్ పార్టీ
- బిఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోకపోతే రానున్న రోజుల్లో బిఆర్ఎస్ కు గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.
- దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకట స్వామి గౌడ్




**చేగుంట సెప్టెంబర్ 14 (సీ కే)**అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ హైడ్రాతో హై డ్రామా చేస్తుందని చెప్పటం సిగ్గుచేటని హైదరాబాదులోని దుర్గం చెరువులో %భీూ% పరిధిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంకు హైడ్రా నోటీసులు ఇస్తే ప్రభాకర్ రెడ్డి హైరానా పడుతున్నారని ఎద్దేవా చేశారు. కౌశిక్ రెడ్డి గారు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని తెలిపారు. హరీష్ రావు గారు డ్రామాలు షూరు చేశారని చెప్పారు. 2014 నుండి 2018 వరకు 38 మంది శాసనసభ్యులను మీ పార్టీలోకి తీసుకుని వారిలో కొందరికి మంత్రి పదవి ఇచ్చింది మీరు కాదా. పార్టీ ఫిరాయింపుల గురించి బిఆర్ఎస్ మాట్లాడడం చూస్తుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. హరీష్ రావు గారు మాట్లాడుతూ తెలంగాణ తెచ్చింది మేమే అని రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచింది మేమే అని చెప్పడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. తెలంగాణ కోసం నాలుగు కోట్ల ప్రజలు కొట్లాడితే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చిందని మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను ఏడు లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చింది బిఆర్ఎస్ పార్టీ కాదా అని తెలిపారు. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని తెలిపారు. ఇకనైనా బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోకపోతే రానున్న రోజుల్లో వారికి గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అక్కపల్లి బాల్ నర్సాగౌడ్ , మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, మాజీ సర్పంచ్ పెరిక మధు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్,బాల్తే వెంకటేశం, ఎల్లన్నగారి సురేందర్ రెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మృతి కమ్యూనిస్ట్ ఉద్యమానికి తీరని లోటు,

- సీపీఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 13,**అశ్వాపురం సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి, సీతారాం ఏచూరి గురువారం ఢిల్లీలో అనారోగ్యంతో మృతి చెందారు. ఏచూరి మృతికి సంతాపంగా, ఈరోజు అశ్వాపురం మండలం సీపీఐ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలవాసి నివాళులర్పించిన

సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక మూగ పోయింది, నిరుపేద నిసహాయుల గుండెల్లో ఎగిరిన ఎర్రని జెండా వాలిపోయింది, ఢిల్లీ గద్దెపై గర్జించిన ఎర్ర తెలుగు బిడ్డ శ్వాసత విశ్రాంతిలోకి వెళ్లిపోయారు సీతారాం ఏచూరి మృతి కమ్యూనిస్ట్ ఉద్యమానికి తీరని లోటుని, ఆయన మృతికి సంతాపాన్ని కుటుంబ సభ్యులకు కమ్యూనిస్టు కార్యకర్తలకు సానుభూతిని తెలిపారు..ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, సిపిఐ అశ్వాపురం మండలం కార్యవర్గ సభ్యులు, మేలపుర సురేందర్ రెడ్డి, రాయపూడి రాజేష్, ఈనపల్లి పవన్ సాయి, అక్కినపల్లి నాగేంద్రబాబు, రాము, రాజు, వంశీ, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ కాదు గుండాగిరీ సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్




**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**పేరు లో గాంధీ పెట్టుకొని గుండాగిరీ చేస్తున్న ఎమ్మెల్యే అరికపూడి గాంధీ మీద కఠిన చర్యలు తీసుకోవాలని సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ డిమాండ్ చేశారు.మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు తదితరుల అరెస్ట్ కు నిరసనగా హైదరాబాద్ కు వెళ్ళడానికి సిద్దమైన సత్తుపల్లి బి ఆర్ ఎస్ శ్రేణులను పోలీసులు అడ్డుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ హయాంలో ధర్నా చౌక్ ఎత్తేస్తే వ్యాంగ్యంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి నేడు ప్రజాస్వామ్యం ను ఖునీ చేశాడన్నారు. బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే గా గెలిచి కాంగ్రెస్ లోకి వెళ్లిన ప్రజా పద్దుల చైర్మన్ పదవి ని అరికపూడి గాంధీ కి ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. తాను బి ఆర్ ఎస్ లోనే ఉన్నానని గాంధీ చెప్పడం సిగ్గుచేటన్నారు పాడి కౌశిక్ ను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు అరికపూడి గాంధీ, అయన అనుచరులను స్వేచ్ఛగా ఎమ్మెల్యే పై దాడి చేసేలా సహకరించారని ఆరోపించారు .గాంధీ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అయితే తెలంగాణ భవన్ కు రావాలని, చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు తో సహా ఎమ్మెల్యే లను, బి ఆర్ ఎస్ శ్రేణులను అరెస్ట్ చేయడంపై తీవ్రంగా ఖండించారు. హరీష్ రావు గాయపడ్డా దౌర్జన్యం గా తీసుకెళ్లడం వారి ఆరాచకానికి నిదర్శనమన్నారు..

అరెస్ట్ అయిన వారిలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ,కౌన్సిలర్స్ అద్దంకి అనిల్ , చాంద్ పాషా ,గుంద్ర రాఘవేంద్రరావు బిఆర్ఎస్ మేకల నరసింహారావు నాయకులు నడ్డి ఆనందరావు అబ్దుల్లా జొన్నలగడ్డ కృష్ణ తదితరులు ఉన్నారు.

# జూలూరుపాడుఅంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలోపోషణ మాసం

- పలువురు గర్భిణీలకు శ్రీమంతం
- చిన్నారులకు అన్న ప్రశ్న
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిడిపిఓ శ లోమీ




**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్ :** భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం జూలూరుపాడు సెక్టార్ జూలూరుపాడుఅంగన్వాడి 3 సెంటర్ నందుపోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది గర్భిణీ తల్లుల జాగ్రత్తల గురించి బాలింతల జాగ్రత్తల గురించి చిన్నపిల్లల జాగ్రత్త గురించి తినే ఆహారం తాగే నీరు శుభ్రత పరిశుభ్రత గురించి ఐరన్ కంటెంట్ ఉన్న ఫుడ్ నే తీసుకోవాలని బెల్లం అటుకులు మరమరులు ఐరన్ కంటెంట్ ఉన్న ఫుడ్డు తో పాటు సే విటమిన్ కూడా తీసుకున్నప్పుడే ఐరన్ అనే అవుతుంది దాని దీనిని అంగన్వాడీ టీచర్లు అందరూ గమనించాలని సిడిపిఓ షాలోమి వివరించడం జరిగింది ఈ కార్యక్రమానికి చంద్రుగొండ ప్రాజెక్టు సిడిపిఓ షలోమి జూలూరుపాడు సూపర్వైజర్ నాగమణి జూలూరుపాడు త్రి అంగన్వాడి టీచర్ సుభద్ర జూలూరుపాడుటూ సెంటర్ విజయ మహాలక్ష్మి జూలూరుపాడు వన్ సెంటర్ నీలా వెంకన్నపాలెం టీచర్ మణిమాల సూరారం టీచర్ సీతమ్మ అనంతారం టీచర్ సుజాత సాయిరాం తండటీచర్ సక్కు బాయ్ ఇనో బాబు నగర్ టీచర్ ఆదిలక్ష్మిగుండెపుడి టీచర్ సీతామహాలక్ష్మి గంగారం తండా ముద్దులగూడెం టీచర్ జూలూరుపాడు 3 సెంటర్ సహాయకురాలు చిన్నపిల్లల తల్లులు గర్భిణీలు బాలింతలుతదితరులు పాల్గొన్నారు

## ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హౌజ్ అరెస్ట్



**సి కే న్యూస్ :సెప్టెంబర్ 13:**ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డిని పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్ట్ చేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మరో ఎమ్మెల్యే అరికపూడి గాంధీల మధ్య నెలకొన్న వివాదం నేపథ్యంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని శాంతి భద్రతల దృశ నేపథ్యంలో ముందస్తు అరెస్ట్ చేసినట్టు పోలీసులు తెలిపారు..

## ముందస్తుగా షాద్ నగర్ మున్సిపాలిటీ 2 వార్డ్ కౌన్సిలర్ చెట్ల పావని నరసింహులును అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలింపు



**సి కే న్యూస్ :సెప్టెంబర్ 13:**ఎమ్మెల్యేలు అరెకపూడి గాంధీ, కౌశిక్ రెడ్డిల మధ్య మాటల యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం చలో గాంధీ నివాసానికి బీఆర్ఎస్ పిలుపిచ్చింది. ఇందులో భాగంగానే శుక్రవారం షాద్ నగర్ ముందస్తుగా షాద్ నగర్ మున్సిపాలిటీ వార్డ్ 2 వార్డ్ కౌన్సిలర్ చెట్ల పావని నరసింహులును అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది..

## ముందస్తుగా మున్సిపల్ కౌన్సిలర్ జూపల్లి కౌసల్య శంకర్ ను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలింపు



**సి కే న్యూస్ :సెప్టెంబర్ 13:**ఎమ్మెల్యేలు అరెకపూడి గాంధీ, కౌశిక్ రెడ్డిల మధ్య మాటల యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం చలో గాంధీ నివాసానికి బీఆర్ఎస్ పిలుపిచ్చింది. ఇందులో భాగంగానే శుక్రవారం షాద్ నగర్ మున్సిపల్ కౌన్సిలర్ జూపల్లి శంకర్ ను స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# మ్యూజియమును అభివృద్ధి కొరకు ప్రణాళికలు సిద్ధం చేయాలి.

● ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 13, మారుమూల దట్టమైన అటవీ ఆదివాసి గిరిజన గ్రామాల లో నివసించిన పాత తరం ఆదివాసి గిరిజన కుటుంబాలు సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కాపాడుకుంటూ జొన్న, గటక, రాగి సంగటి వంటి ఆహారం తీసుకొని దేహంలో శక్తిని కూడగట్టుకొని వంద సంవత్సరాల పైనే జీవించారని, వారి జీవనశైలికి సంబంధించిన మ్యూజియమును అభివృద్ధి కొరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

శుక్రవారం భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆయన సందర్శించి, మ్యూజియం లోని పాత తరం సంబంధించిన ప్రతి వస్తువుకు సంబంధించిన అంశము గిరిజనులు వాడిన వస్తువుల యొక్క విధానము మరియు పాత తరం వస్తువులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గ్రామాలలోని జీవన విధానాలు, సాంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు మరియు కొండరెడ్ల జీవనశైలి ప్రతిభంభించేలా మ్యూజియంలో పొందుపరిచాలని అన్నారు. ఆదివాసి గిరిజన గ్రామాలలో ఏ కార్యం తల పెట్టిన తప్పని సరిగా పూజా కార్యక్రమాలు ఊరంతా కలిసి చేస్తారని, ఇప్పటికీ కొన్ని ఆదివాసి గిరిజన గ్రామాలలో పాత తరం గిరిజన కుటుంబాలు వారి ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు పాటిస్తూ నేటి తరానికి మార్గదర్శకులుగా నిలుస్తూ గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు అంతరించి పోకుండా కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన



అన్నారు. అనంతరం మ్యూజియంలో పొందుపరిచిన కళాకృతులను పరిశీలించి దేశ విదేశాల నుండి భద్రాచలానికి వచ్చి సీతారామ చంద్రస్వామిని దర్శించుకున్న భక్తులకు ట్రైబల్ మ్యూజియం సందర్శనకు వచ్చినప్పుడు గిరిజనుల సాంప్రదాయాలకు సంబంధించిన బొటానికల్ రెస్టారెంట్, మోడల్ కాటేజ్, మట్టి ఇల్లు, చేపల చెరువు మరియు బోటు, పిల్లల కొరకు సైక్లింగ్ బోటు, నాయక పొడ్ , కోయతెగ ట్రైబల్కి కళాకృతులు, వెదురు బొంగుల తో తయారు చేసిన వస్తువులు, గిరిజన వంటకాలు, హ్యాండ్ క్రాఫ్ట్, గిరి ప్రొడక్ట్, తాటాకులతో తయారు చేసిన హస్తకళలు, మరియు న్యూట్రిషన్ తో తయారు చేసిన ఆహార వస్తువులకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాట్లు చేయాలని, మ్యూజియం చూడ్డానికి వచ్చే ప్రతి ఒక్కరు ఆదివాసి వంటకాలు తయారు చేసి వంటకాలు రుచి చూసి, ఈ కళాకృతుల కు సంబంధించిన ప్రతి వస్తువును కొనుగోలు చేసుకుని వెళ్లేలా మ్యూజియంను అభివృద్ధి చేయాలని, అలాగే ఆర్చరీ క్లబ్, ఆదివాసి గిరిజనుల సాంప్రదాయాలకు సంబంధించిన బట్టలు టూరిస్టులు వేసుకొని ఆనందించి కొనుగోలు చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, జేడియం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాకర్ల గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు చేసిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

● కృతజ్ఞతలు తెలియజేసిన భద్రాద్రి జిల్లా ఓబీసీ చైర్మన్ అల్లాడి నరసింహారావు



సీకే న్యూస్ వైరా నియోజకవర్గప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్ :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం కాకర్ల గ్రామంలో సుమారు రెండు కోట్లతో సబ్ స్టేషన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు భట్టి విక్రమార్క కి కాకర్ల గ్రామ ప్రజలందరి తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు అదేవిధంగా సహకరించిన ట్రాన్స్కో సిబ్బందికి రెవిన్యూ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు

ఈ సబ్ స్టేషన్ వల్ల రైతులు ఎదుర్కొంటున్న నో వోల్టేజ్ సమస్య తీరుతుంది అంతేకాకుండా అనేక గ్రామాలకు ఉపయోగపడుతుంది గతంలో కాకర్ల గ్రామం రైతులు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లిన వెంటనే పరిష్కారం చూపించిన ఎమ్మెల్యే గారికి గ్రామ ప్రజలందరికీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం

# నూతన ఆర్ డబ్ల్యూ ఎస్ డి ఈ గా బాధ్యతలు స్వీకరించిన జే .జయలక్ష్మి.

శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.

సత్తుపల్లి పట్టణం అర్ బ్ల్యూ ఎస్ కు నూతన డి ఈ గా జే .జయలక్ష్మి బాధ్యతలు స్వీకరించినరు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ కలిసి డిఈ గా బాధ్యతలు స్వీకరించినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో డి ఈ విజయలక్ష్మి వేంసూర్ మండలంలో ఆర్డబ్ల్యూఎస్ జేఈ, పెనుబల్లి మండలంలో ఆర్డబ్ల్యూఎస్ జేఈ గా పనిచేస్తూ ప్రస్తుతం ప్రమోషన్ పై సత్తుపల్లి ఆర్డబ్ల్యూఎస్ డీఈ గా బాధ్యతలు స్వీకరించారు.

# సీతారాం ఏచూరి కి ఘన నివాళులు....



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 13,ప్రజా పోరాటాల రూపకర్త వామపక్ష ఉద్యమ దిక్సూచి సీతారామేచూరి అని సిపిఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంపీ నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మనుబోతుల చెరువు జోన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో నర్సారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా కూటమిని ఏర్పాటు చేసిన ఘనత సీతారామచురి కే దక్కుతుందని అన్నారు. సీతారాం ఏచూరి నాయకత్వంలో వామపక్షాల ఐక్యంగా ఎన్నో ఉద్యమాలను నిర్మించి విజయాలు సాధించారని గుర్తు చేశారు సీతారాం స్ఫూర్తితో పార్టీని బలోపేతం చేస్తామని ఈ సందర్భంగా నర్సారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు సున్నం గంగా పట్టణ కమిటీ సభ్యులు లక్ష్మీకాంత్ నాయకులు రాజలింగం నాగమ్మ చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

**మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏచూరి కి ఘన నివాళి**

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి కి ఘన నివాళులు అర్పించారు. శుక్రవారం చంద్రబాబు నాయుడు జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో సితార మెచ్యూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి మాట్లాడుతూ సీతారాం ఏచూరి పార్లమెంటు సభ్యులుగా మహిళా సమస్యలపై అనేక సందర్భాలలో ప్రస్తావించారని గుర్తు చేశారు. మహిళలకు 33% రిజర్వేషన్ల కొరకు మహిళా రక్షణ చట్టాలను పార్లమెంటులో తీసుకువచ్చేందుకు సీతారాం ఏచూరి కృషి చేశారని అన్నారు. విశాఖ ఏజెన్సీలో ఆదివాసి మహిళలపై జరిగిన అగత్యానికి వ్యతిరేకంగా సీతారామయ్య చూరి చేసిన పోరాట ఫలితంగానే అప్పటి నిందితులైన పోలీసులకు శిక్షలు పడ్డాయని సీతాలక్ష్మి స్పష్టం చేశారు. ఏచూరి స్ఫూర్తితో మహిళా సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని ఆమె ఈ సందర్భంగా హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మచ్చ రమాదేవి ఉస్తేల జ్యోతి జీవనజ్యోతి రాధా వై పూర్ణిమ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 28 నుంచి ఐఎఫ్ డబ్ల్యూ జే జాతీయ కౌన్సిల్ సమావేశాలు.

● టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 13 :ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐఎఫ్ డబ్ల్యూ జే ) జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని మధుర(బృందావన్ ) లో జరుగుతాయని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం భద్రాచలం పట్టణంలోని టిడబ్ల్యూజేఎఫ్ కార్యాలయం లో జరిగిన అత్యవసర సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షులు కే విక్రమ్ రావు అధ్యక్షతన మూడు రోజుల పాటు మధుర( బృందావన్ ) లో జరగనున్న జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో తెలంగాణ ప్రతినిధుల తో పాటు దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి ఐఎఫ్ డబ్ల్యూజే ఆఫీస్ బేరర్లు, జాతీయ కౌన్సిల్ సభ్యులు, ఆయా రాష్ట్రాల అనుబంధ జర్నలిస్టు యూనియన్ ల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశాల సందర్భంగా నేషనల్ కన్ఫడరేషన్ ఆఫ్ న్యూస్ పేపర్స్, న్యూస్ ఏజన్సీస్ ఎంప్లాయిస్ యూనియన్ల సమావేశం కూడా జరుగు తుందని, దీనికి కాన్ఫడరేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఇంద్రకాంత్ దీక్షిత్ నేతత్వం వహిస్తారని తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, ఆయా రాష్ట్రాలలో జర్నలిస్టుల సమస్యలపై సమావేశాల్లో చర్చించి కార్యాచరణను రూపొందిస్తారని తెలిపారు. ముఖ్యంగా ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను మీడియ కౌన్సిల్ గా మార్పు, డిజిటల్, సోషల్ మీడియా ఎదుర్కొంటున్న సమస్యలు, జాతీయ పెన్షన్ విధానం, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర అంశాలపై సమావేశాల్లో చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశాలలో తెలంగాణ నుంచి నేషనల్ కౌన్సిల్ సభ్యులు, వివిధ జిల్లాల ఫెడరేషన్ ప్రతినిధులు పాల్గొంటారని, వీరంతా ఈనెల 27న బయలుదేరి 28వ తేదీన సమావేశాలకు హాజరవుతారని అన్నారు . ఈ సమావేశంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు పూదోట సూరిబాబు, జిల్లా కార్యదర గుండెబోయిన వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు కటారి కృష్ణ, డి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గణపతిని దర్శించుకున్న ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి





సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ,సెప్టెంబర్ 13, శుక్రవారం స్థానిక ఇల్లందు నెహ్రూ నగర్ సి. ఎస్. ఐ. చర్చ్ ఏరియాలో గల శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన గణపతిని జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.వారికి శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో జడ్జి గారికి పూలమాలవేసి శాలువాతో సత్కరించినారు. అనంతరం ఈరోజు కమిటీ వారు నిర్వహించిన మహా ప్రసాదం కార్యక్రమాన్ని జడ్జి గారి చేతుల మీదుగా ప్రారంభించి స్వామివారి ప్రసాదాన్ని భక్తులకు వడ్డించినారు. ఈ కార్యక్రమంలో జడ్జి గారితో పాటు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్య రవికుమార్ నాయక్, ప్రధాన కార్యదర్శి కాంపల్లి ఉమామహేశ్వరరావు, 24 వ వార్డు కౌన్సిలర్ వాంకుడోత్ తార, శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు కటకం వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శి భూక్య,కోటేశ్వరరావు, బాలామణి, ఉపాధ్యక్షులు సదనపల్లి వివేకానంద, ప్రమీల, ధరావత్ కృష్ణ ,సంయుక్త కార్యదర్శి, భూక్య ఇందర్ లాల్, సంధ్య ఉప్పరి కుమార్ సంధ్య, కోశాధికారి గుగులోత్ కమల, ఆర్గనైజర్ కీర్తి కార్తిక్ విందు శ్రీ తదితరులు పాల్గొన్నారు..

# జై భీమ్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం

-ప్రారంభించిన వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్

సీకే న్యూస్ వైరా నియోజకవర్గ బాధావత్ హాథిరాం నాయక్



ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ పరిధిలోని 14 వార్డు గుట్టల బజార్ నందు, వినాయక చవితి సందర్భంగా జై భీమ్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం నాడు జై భీమ్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యూత్ అంతా కలిసి వినాయక నవరాత్రులు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని. దానితో పాటుగానే వినాయకుడి నిమర్జనం కార్యక్రమానికి పోలీసు వారు చేపట్టిన నియమ నిబంధనలు పాటిస్తూ వినాయక నిమజ్జనాన్ని నిర్వహించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కులమతాల హద్దులు లేనిది సంగీతం



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్. సంగీతానికి కులమతాల హద్దులు ఉండవనీ సకల మానవాళిని రంజింప చేయడమే దాని పరమావధి అని ప్రముఖ గాయని ఎస్కే.బేగం అన్నారు.స్థానిక జవహర్ నగర్ లోని వేణుగోపాలస్వామి ఆలయంలో వినాయాక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం భక్తి గీతాల సంగీత విభావరి నిర్వహించారు.బేగం, కోలాహలం సీతారావమ్మ,మాధవి బృందం ఆలపించిన భక్తి గీతాలు ఆహూతులను అలరించాయి.

ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆలయ కమిటీ నిర్వాహకులు కంచేటి రమేష్,రామకృష్ణ, వెంకటేశ్వరరావు,శైలజ,కుమారి,సరోజిని,ఇందిర తదితరులు గాయక బృందాన్ని సత్కరించారు.

# బీఆర్ఎస్ నేతల అక్రమ నిర్భంధాలు, అరెస్టల పై లకావత్ గిరిబాబు ఆగ్రహం.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 13,ప్రజా పాలన ముసుగులో రేవంత్ నియంత పాలన చేస్తున్నారు.. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని అలాగే మాజీ మంత్రి వర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుపై మరియు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల పై నాయకుల పై పోలీసుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు అన్నారు..బి

బీఆర్ఎస్ నేతలంటే ముఖ్యమంత్రి వెన్నులో ఎందుకంత వణుకు..! దాడి చేసిన కాంగ్రెస్ గూండాలను వదిలి బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేయడం సిగ్గుచేటని సీఎం కనుసన్నల్లో సాగుతున్న ఈ అక్రమ విధానాలను తెలంగాణ సమాజం గమనిస్తోందని. నిర్భందాలు అరెస్టులు ఆంక్షలు బీఆర్ఎస్ పార్టీకి కొత్తకాదని అరెస్టులకు బెదిరేది లేదని అధికారం ఎవరికీ శాశ్వతం కాదని అప్రజా స్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజా క్షేత్రంలో గుణపాఠం తప్పదని అన్నారు..

# ఏచూరికి న్యాయవాదుల సంతాపం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 13,భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలుగు బిడ్డ అయిన కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతికి బార్ అసోసియేషన్ హాలులో న్యాయవాదులు సంతాపం తెలిపారు. –

ఈ సందర్భంగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్ మాట్లాడుతూ ఏమర్జెన్సీ కాలంలో విద్యార్థి ఉద్యమ నాయకునిగా ఏచూరి అరెస్టయ్యారని, ఆ తరువాత సి.పి.ఎం. నేతగా ఎదిగి పార్టీలో అంతర్జాతీయ వ్యవహారాల బాధ్యత నిర్వర్తించారని, ఉత్తమ పార్లమెంటేరియన్ గా ప్రశంసలు పొందారని, పార్టీలకు అతీతంగా ఆయన అభిమానుల ను సంపాయించుకున్నారని కొనియాడారు. ఇందిరా గాంధీ నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడిన ఏచూరి, మారిన పరిస్థితుల్లో. బి.జె.పి. ని నిలువరించటానికి యు.పి.ఏ. ఏర్పాటులో సోనియా గాంధీతో ఆ తరువాత ఇండియా కూటమిలో రాహుల్ గాంధీతో కలిసి పని చేశారని ఆయన మూడు తరాలకు ప్రతినిధి అని అన్నారు.

తొలుత ఏచూరి మృతికి సంతాప సూచకంగా 2 నిముషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తోట మల్లేశ్వర రావు, కోశాధికారి అరకల కరుణాకర్, క్రీడా సాంస్కృతిక కార్యదర్శి దూదిపాల రవి కుమార్, ఏ ఐ ఎల్ యు బాధ్యులు జె.శివరాం ప్రసాద్, గడిదేసి కాంతయ్య, కె.పుల్లయ్య, సీనియర్ న్యాయవాదులు వై.బాబురావు, వి.వి. సుధాకర్ రావు, వి.పురుషుత్తం రావు, ఆర్. విజయ్ కుమార్, జీ. వి.కె. మనోహర్, ఏ.రాం ప్రసాద రావు , జె. గోపి కృష్ణ, దుంద్ర రమేష్, జి. రామ్మూర్తి, అడపాల మహాలక్ష్మీ, న్యాయవాదులు మునిగడప వెంకన్న, కె. మురళిధర్, కె. శ్రీధర్, డి. రాజేందర్, నన్నెబొయిన రాంబాబు, మురళి కృష్ణ, శేషావతారం, బి. మంగిలాల్, మల్లెల ఉషారాణి, రావిలాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న విజయ్ కుమార్ ను సత్కరించిన బిఆర్ఎస్ నేతలు..



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 13, చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నో ఏళ్లుగా నాలుగో తరగతి ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఎర్రగుంట హై స్కూల్ కు బదిలీ పై వెళ్తున్న కుసుమరాజు విజయ్ కుమార్ ను శుక్రవారం చంద్రుగొండ మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు శాలువాతో పూల బొకే ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సుదీర్ఘకాలం పనిచేసిన విజయ్ కుమార్ తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దల మన్ననలను అందుకోవటం జరిగిందన్నారు. ఒకానొక సమయంలో తల్లిదండ్రులు కూడా స్కూల్లో విజయ్ ఉన్నాడు. ఏ సమాచారమైన మాకు తెలుస్తుంది అన్న ధీమాతో ఉండేవారని అలాంటి ఉద్యోగి బదిలీలపై వెళ్ళటం ఒకందుకు బాధ కలిగించిన ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణం అన్నారు. రాబోయే రోజుల్లో ఉన్నతాధికారుల మన్నలను పొంది ఉన్నత శిఖరాల ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దారా వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సూర వెంకటేశ్వర్లు, మండల నాయకులు భూపతి రమేష్, మల్లెం వెంకటేశ్వర్లు, బాబురావు, చోటు, షబ్బీర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ నగర్ కాలనీ లో మహా అన్నదాన కార్యక్రమం

- అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రముఖ ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 13, భద్రాద్రి క జిల్లా భద్రాచలం మండలం వినాయక చవితి నవరాత్రులలో భాగంగా రాజీవ్ నగర్ కాలనీలో మనుబోతుల చెరువు వద్ద గల వినాయక మండప కమిటీ వారి ఆహ్వానం మేరకు శుక్రవారం నాడు ముఖ్యఅతిథిగా విచ్చేసి విఘ్నేశ్వరుని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రముఖ ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్, అనంతరం కమిటీ సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో రాజీవ్ నగర్ కాలనీ యూత్ కమిటీ సభ్యులు కంభంపాటి అరుణ్ కుమార్, రాంప్రసాద్, ప్రవీణ్, వీరబాబు, సాయి, వంశీ, సాయి కుమార్, అశోక్, నాగు, సాయిరాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ కాలనిలో ఘనంగా 7వ రోజు పూజలు

ముఖ్య అతిథిగా సి ఐ విజయ్ కుమార్ హాజరు



సీ కే న్యూస్ :ఈరోజు శ్రీ భాగ్యనగర్ కాలనీలో పూజా కార్యక్రమంలో కత్తి చంద్రశేఖర అప్ప, శశిధర్ బైరమణి శంకరయ్య. శంకర్, ఆధ్వర్యంలో, పూజా కార్యక్రమంలో.పాల్గొన్న హెచ్ఆర్ రవికుమార్ దంపతులు మరియు దార పాపారావు దంపతులు పూజా కార్యక్రమం చేయించారు ముఖ్యఅతిథిగా పట్టణ సి ఐ విజయకుమార్ మరియు మహిళలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# పెబ్బేరు - వనపర్తి రహదారి విస్తరణ పనులు ప్రారంభించండి..

- ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధించాలి...
- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి...

పెబ్బేరు సెప్టెంబర్13 (సి కే న్యూస్)పెబ్బేరు నుండి వనపర్తి వెళ్లే రహదారి విస్తరణ పనులు రోడ్డు పై నుండి విద్యుత్ స్తంభాలను పక్కకు జరపాల్సి ఉండటంతో విస్తరణ పనులు ఆగిపోయినట్లు మున్సిపల్ కమిషనర్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. పరిశీలించిన కలక్టర్ విద్యుత్ స్తంభాలు మార్చేందుకు అవసరమైన నిధులు మున్సిపాలిటీ నుండి సగం ఇవ్వాలని మిగిలిన సగం కలెక్టర్ ప్రత్యేక నిధుల నుండి ఇవ్వనున్నట్లు తెలిపారు. వారం లోపల రోడ్డు విస్తరణ పనులు పునఃప్రారంభం కావాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.పెబ్బేరు మున్సిపాలిటీలో ఉన్న మహాత్మ జ్యోతి రావ్ పూలే బి.సి. బాలికల గురుకుల పాఠశాలను కలక్టర్ సందర్శించారు. ఆహార పదార్థాల రిజిస్టరు ను పరిశీలించిన కలక్టర్ స్టాక్ వచ్చినప్పుడు విద్యార్థుల మెస్ కమిటీ ద్వారా సంతకాలు విధిగా తీసుకోవాలని సూచించారు.గురుకుల పాఠశాలకు 460 మంది విద్యార్థినిలు ఉన్నారని, డార్మెటరీ, తరగతి గదులు ఒకే చోట ఉండటం, సరిపడా మరుగుదొడ్లు లేకపోవడం,వర్షాకాలంలో గదులు వర్షపు నీటితో కురవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మరో భవనంలోకి మార్చవలడిందిగా ప్రిన్సిపాల్ కలేక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.స్పందించిన కలక్టర్ మంచి భవనం చూసి ప్రతిపాదనలు పంపాలని మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ నీ సూచించారు.

**గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిపించే విధంగా చర్యలు తీసుకోవాలి...**

రంగాపూర్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన కలెక్టర్ అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు.విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించిన కలేక్టర్ ఆంగ్ల మాధ్యమంలో బోధించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.అంగన్వాడి కార్యకర్త పోస్టు గత మూడు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న విషయాన్ని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే భర్తీ చేస్తామని చెప్పారు.

రంగాపూరు ఘాట్ వద్ద పోలీస్ పహారా పెట్టండి

వినాయక నిమజ్జనానికి రంగపూర్ ఘాట్ వద్దకు తీసుకువస్తే ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను, ఎంపీడీఓ ను ఆదేశించారు.

పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలక్టర్ ఏ.ఎన్ సి., ఈ.డి.డి. రిజిస్టర్లను పరిశీలించారు. మొదటి త్రైమాసికంలో నమోదు చేసిన గర్భిణీలను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ సమయానికి వైద్యం అందిస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే ప్రసవం జరిపించే విధంగా చూడాలని సూచించారు.

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకారం శుక్రవారం అన్ని పంచాయతీ కార్యాలయాల్లో, మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఓటరు జాబితా ప్రకటించాల్సి ఉండగా జిల్లా కలెక్టర్ పెబ్బేరు ఎంపీడిఓ కార్యాలయంలో తనిఖీ చేశారు.







జాబితాలో ఏమైనా తప్పులు ఉన్నాయా అని పరిశీలించారు.పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ ఆది శేషు, మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ,పెబ్బేరు తహాశీల్దార్ లక్ష్మీ,ఎంపీడీఓ రవీందర్, పంచాయతీ రాజ్ డిఈ శ్రీనివాసులు,ఏఈ కార్తీక్, డిప్యూటీ డి.యంఅండ్ హెచ్ఓ డా. సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ ప్రవలిక,మెడికల్ ఆఫీసర్,పాటశాల ఉపాద్యాయులు తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.

# నాగారం చెక్ డ్యాం నిర్మాణం చేపట్టాలి.



- రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు కొత్వాల వినతి.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 13,ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పాల్వంచలోని కొన్ని ప్రాంతాలు బాగా దెబ్బతిన్నాయనీ ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అయ్యారని వారిని అధికారులు ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కొత్వాల కలెక్టర్ ను కలిసి సమస్యలు వివరించారు. గత సంవత్సరం వర్షాలతో పాల్వంచ మండలంలోని నాగారం చెక్ డ్యాం కొట్టుకుపోయిందని, చెక్ డ్యాం లేకపోవడం వలన ఇటీవల వర్షాలతో రైతుల పొలాల్లో ఇసుక మేటలు వేశాయన్నారు. వందలాది ఎకరాల పంటలు దెబ్బతిన్నాయని వారికి ప్రభుత్వం ద్వారా నష్ట పరిహారం వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఒడ్డుగూడెం ప్రాంతంలో గృహాలలో నీరు నిలిచి, ఇళ్లు దెబ్బతిన్నాయని అన్నారు. మారుమూల గిరిజన ప్రాంతమైన ఉల్వనూరు, చుట్టు ప్రక్కల గ్రామాలలోని ఇళ్ళు తీవ్ర వర్షాలతో దెబ్బతిన్నాయనీ, వాటిని గుర్తించి 52 ఇండ్లకు ఒక్కొక్కరికి 16,500/- చొప్పున నష్ట పరిహారం ఇచ్చినందుకు ప్రభుత్వానికి కొత్వాల కృతజ్ఞతలు తెలిపారు. తీవ్ర వర్షాలతో జిల్లా మొత్తం వరదలతో ఇబ్బందులు పడుతున్న తరుణంలో జిల్లా కలెక్టర్, అధికారులు అమోఘంగా పని చేసారని, వారికి కొత్వాల కృతజ్ఞతలు తెలిపారు.

కలెక్టర్ కు కొత్వాల సన్మానం

జిల్లా సమస్యలపై స్పందిస్తూ, వాటి పరిష్కారానికై నిత్యం కృషి చేస్తున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను కొత్వాల శాలువా, బొకేలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కొత్వాల తో పాటు పాల్వంచ మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై. వెంకటేశ్వర్లు లు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 13.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో.

బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా స్థాయి ప్రారంభోత్సవం సమావేశం నిర్వహించినారు.

ముఖ్య అతిథులుగా బిజెపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి హాజరై ఆమె మాట్లాడుతూ.

గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు బిజెపి పార్టీని సభ్యత్వ నమోదులో బలోపేతం చేయాలని.

ప్రతి బిజెపి కార్యకర్త నిరంతరం శ్రమ చేస్తేనే ఈ సభ్యత నమోదులో సక్సెస్ అవుతామని . జిల్లా లేదా రాష్ట్రస్థాయి బిజెపి క్యాడర్ నుండి సూచన లో మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలని ప్రతి కార్యకర్తను కోరినారు.

జిల్లా నాయకులు పాశం భాస్కర్ సభ్యత్వం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి నుండి రాష్ట్ర స్థాయి నుండి మండల స్థాయి వరకు ప్రతి కార్యకర్త ఈ సమావేశంలో పాల్గొన్నందుకు వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపినారు. రాష్ట్ర నాయకులు ఏల చంద్రశేఖర్. . పాశం భాస్కర్ దంతూరి సత్తయ్య రాచకొండ కృష్ణ. మండల



అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ మండల జనరల్ సెక్రెటరీ లోడే లింగ స్వామి. మైసోల్ల మచ్చగిరి. నాగయ్య గౌడ్ మందులనాగరాజు. కొత్త రామచంద్రు తానేష్ వెంకటేశం. మంద నరసింహ .బొడిగ ఆనంద్. భాగ్యమ్మ బుల్లెట్ మాధురి మందుల లక్ష్మి.కే లక్ష్మి సిహెచ్ అంజమ్మ. పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఉత్సవ కమిటీ.

ముఖ్య అతిథిగా హాజరైన కోరం సురేందర్



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ,సెప్టెంబర్ 13, ఇల్లందు మండలం,బాలాజీ నగర్ గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ సందర్శించి,ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నరు అనంతరం,కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పాయం స్వాతి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆళ్ల నాగేశ్వరావు,రాంచందర్,విజయ్,ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవునిపల్లి గ్రామంలో ఘనంగా వినాయకుని నిమజ్జనం

- బేడ బుడగ జంగాల కాలనీలో లడ్డు వేలం పాటలో పెద్ద లడ్డు 50 వేల రూపాయలు .చిన్న లడ్డు 41 వేల రూపాయలు పలికింది
- పెద్ద లడ్డు మురళి దంపతులు,చిన్న లడ్డుకల్లెం సుక్కమ్మ దంపతులు దక్కించుకున్నారు



సి కే న్యూస్ : సెప్టెంబర్ 13:రంగారెడ్డి జిల్లా,ఫరూక్ నగర్ మండలం ,దేవునిపల్లి గ్రామంలో బేడ బుడగ జంగాల కాలనీలో గురువారం 5వ,రోజు నా వినాయక నిమజ్జనం కార్యక్రమం భాగంలో ఐదు రోజులపాటు పూజలు అందుకున్న గణనాథుని లడ్డు వేలం పాట నిర్వహించగా పెద్ద లడ్డు 50 వేల రూపాయలు ధర పలికింది.సదుల మురళి పవిత్రమైన లడ్డుని దక్కించుకున్నారు.చిన్న లడ్డు 41 వేల రూపాయలు ధర పలికింది.

కల్లెం సుక్కమ్మ గణనాథుని చిన్న లడ్డు దక్కించుకున్నారు. అనంతరం గణనాథుని నిమజ్జనం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగాల కాలనీ పెద్దలు భీమప్ప, పెద్ద నర్సింలు,చిన్న నర్సింలు, బాలకృష్ణ, యాదయ్య, అంజయ్య, నరహరి,రామస్వామి,యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ %మీూా% వేముల వీరేశం ను మర్యాదపూర్వకంగా కలసిన

పారా లీగర్ వాలంటీర్ కానుగంటి శ్రీశైలం



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :రామన్నపేట మండల కేంద్రం లో వివిధ కార్యక్రమాలలో పాల్గొనడం కోసం విచ్చేసిన నకిరేకల్ %మీూా% వేముల వీరేశం ను రామన్నపేట ప్యారా లీగల్ వాలంటీర్ కానుగంటి శ్రీశైలం మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.

ప్రజలకు రైతులకు న్యాయ సేవ సంస్థ ద్వారా అందిస్తున్న సేవలను వివరించడం జరిగింది.

# షాద్ నగర్ మున్సిపాలిటీ లోని రెండో వార్డు ఆఫీసర్స్ కాలనీలో మధ్యాహ్నం అన్నప్రసాద ( అన్నదానం) కార్యక్రమం

నిత్య కన్స్ట్రక్షన్స్ మరియు ఎస్వీ కన్స్ట్రక్షన్ వారి ఆధ్వర్యంలో

**సి కే న్యూస్ : సెప్టెంబర్ 13:** షాద్ నగర్ మున్సిపాలిటీలోని రెండో వార్డు ఆఫీసర్స్ కాలనీలో శుక్రవారం మధ్యాహ్నం 1 గంటలకు బోడంపాటి తిరుపతి గౌడ్ శరత్,విజయ్ గార్లు ఆధ్వర్యంలో అన్నదాన వితరణ ( అన్నదానం) కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రెండో వార్డు కౌన్సిలర్ చెట్ల పావని నర్సింలు,విజయ్ కుమార్ గౌడ్,భగవాన్ దాస్, ప్రభాకర్ గౌడ్, సురేష్, నందిగామ రామచంద్రయ్య, రంగంపల్లి రమేష్ గౌడ్, అనంతయ్య గౌడ్,చెట్ల వెంకటేష్ మహేందర్ రెడ్డి,రాములు, ధీరసాగర్, పురుషోత్తం రెడ్డి,వెంకట్ రెడ్డి,తెలంగాణ రిపోర్టర్ ఆంజనేయులు గౌడ్, సిద్దుల శ్రీనాథ్,రవి ప్రకాష్ సార్,చెట్ల అర్జునయ్య, గుడ్డు యాదవ్, జుట్టు



నరసింహ, జుట్టు రాజు, జుట్టు అనిలు,కమలాజ శ్రీనివాస్, అక్రమ్ పాషా, భార్గవ్ కుమార్, నందిగామ శంకర్,సీకే న్యూస్ రిపోర్టర్ శేఖర్, బాలు, నరేందర్ రెడ్డి,జుట్టు శ్రీనివాస్,శ్రావణ్ కుమార్, ఎల్ఐసి రాజు, భూపాల్ రెడ్డి,శ్రీనివాస్,బెల్గాం శ్రీనివాస్ శ్రీనివాస్ సార్,విశ్వనాథం రాజ వర్ధన్ రెడ్డి శ్రీనాథ్,తదితరులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# చెట్టుకూ ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**చేగుంట సెప్టెంబర్ 14 ( సీకే )** మెదక్ జిల్లా ఉమ్మడి చేగుంట మండల్ పోతాన్ పల్లి గ్రామానికి చెందిన అరికెల బిక్షపతి తండ్రి దుర్గయ్య, వయసు: 46 సంవత్సరంలు, కులం ముదిరాజ్, వృత్తి వ్యవసాయము, అరికెల బిక్షపతి అను అతడు గత కొన్ని రోజుల నుండి ఆర్థిక ఇబ్బందుల వలన మరియు త్రాగుడుకు అలవాటుపడి తరచూ అతని భార్య పోచమ్మతో గొడవ పడుతూ జీవితంపై విరక్తి చెంది తేదీ:13.09.2024 నాటి తెల్లవారుజామున వారి ఇంటి ప్రక్కన గల వేపచెట్టు కొమ్మకు ప్లాస్టిక్ తాడుతో తనకు తానుగా ఉరి వేసుకొని చనిపోయినాడు, మృతుని కొడుకు నవీన్ ఫిర్యాదు పై చేగుంట ఎస్సై కేసు నమోదు చేసి పరిశోధన చేయుచున్నాడు. మృతునికి భార్య పోచమ్మ, కూతురు మమత ఉన్నారు.

# మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాయ్స్ హాస్టల్ లో వైద్య శిబిరం



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ,సెప్టెంబర్ 13,** టేకులపల్లి మండల కేంద్రం లోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాయ్స్ హాస్టల్ నందు మండల

వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలోని వైద్య బృందం వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన పిల్లలకు చికిత్సను అందించి పిల్లలకు ఈ సీజన్లో వచ్చే వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరిగింది వ్యక్తిగత పరిశు భ్రత,పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా అనేక వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చు అని మిగిలిపోయిన ఆహార పదార్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయడం ద్వారా ఈగలు పెరిగే అవకాశం ఉంది కాబట్టి వ్యర్థాలను డస్ట్ బిన్ లో వేయడం అలవర్చుకోవాలని ముఖ్యంగా ఆహారం తీసుకోవడానికి ముందు మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత చేతులు అత్యంత పరిశు భ్రంగా కడుక్కోవాలని జలుబు దగ్గు లాంటి వ్యాధులు ఉన్నవాళ్లు మాస్కులు ధరించాలని అలాగే చర్మవ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే వదులుగా ఉన్న బట్టలు ధరించాలని తడిగా ఉన్న బట్టలు ధరించకూడదని విద్యార్థులకు సూచించారు వంట చేసేముందు వడ్డించే ముందు వంట వారందరూ చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని వంటగదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని వంట వారికి సూచించారు ఈ కార్యక్రమంలో ఎంజేపీ ప్రధానోపాధ్యాయులు రవీందర్ రావు, స్టాఫ్ నర్స్ రేష్మ ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, ఏఎన్ఎంలు సులోచన చంద్రకళ ధనసరి రాంబాబు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వక్ఫ్ బోర్డు బిల్లు కు వ్యతిరేకంగా పార్లమెంట్ కమెటీ కి నివేదిక పంపించిన వక్ఫ్ ప్రొటెక్షన్ కమెటి సభ్యులు





**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 13:** బీజేపీ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు కు వ్యతిరేకంగా పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన బిల్లు కు నిరసనగా భువనగిరి పట్టణం లోని స్థానిక ఇస్లాంపూర మసీద్ వద్ద వక్ఫ్ ప్రొటెక్షన్ కమెటి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో యూత్ సభ్యులతో కలిసి సంతకాల సేకరణ నిర్వహించి.పార్లమెంట్ కు మెయిల్స్ పంపడం జరిగింది.ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ వక్ఫ్ అనేది అల్లాహ్ ఆస్తి అని పూర్వం మా ముస్లిం మైనారిటీ లు,ముస్లిం మైనారిటీ వర్గాల సంక్షేమం కొరకు భూములు. కళాశాల లు షాపింగ్,కాంప్లెక్స్ లు మరియు మసీదులకు స్మశాన వాటికలకు అల్లాహ్ పేరుతో ఆస్తులు కొని విడిచిపెట్టారని అన్నారు. అలా కొన్ని లక్షల కోట్ల వక్ఫ్ ఆస్తులు ఉన్నాయని ఆ యొక్క ఆస్తులను కాజేయాలనీ బీజేపీ ప్రభుత్వం చూస్తుందని అన్నారు.ఏది ఏమైనా సరే అల్లాహ్ ఆస్తి ని ఒక్క గజం కూడా వదిలి పెట్టేందుకు సిద్ధంగా లేమని అన్నారు.అలాగే పార్లమెంట్ లో వక్ఫ్ బోర్డు కు వ్యతిరేకం గా ప్రవేశ పెట్టిన బిల్లును ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేసారు.తిరిగి వక్ఫ్ బోర్డు భూములు వక్ఫ్ బోర్డు కు అప్పగించాలని వక్ఫ్ భూముల పరిరక్షణ లో కాంగ్రెస్ పార్టీ కీలకంగా వ్యవహరించి వక్ఫ్ ఆస్తులను కాపాడి ముస్లిం లకు అప్పగించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమం లో వక్ఫ్ ప్రొటెక్షన్ కమెటి జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఇస్తియాక్ అహ్మద్,ఈద్గా ఖతీఫ్ ఫరూక్ ఇస్లాంపూర యూత్ సభ్యులు ఎండీ ఆసిమ్,హనీఫ్ రాషెద్, రెహాన్ షరీఫ్,ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పవర్ బాయ్స్ గణపతి మండపంలో సామూహిక కుంకుమ పూజ.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 13,** భద్రాచలం పట్టణంలో పవర్ బాయ్స్ ఆధ్వర్యంలో శ్రీ వరసిద్ధి వినాయక అష్టమ నవరాత్రి మహోత్సవములు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కుంకుమ పూజా కార్యక్రమం వైభవంగా జరిగింది. పట్టణంలోని మహిళలు మండపం వద్దకు వచ్చి స్వామివారి ఎదుట కుంకుమ పూజను ఆచరించి భక్తిశ్రద్ధలతో తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు మహిళలకు పూజా ద్రవ్యాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాధం అందుకున్నారు.



# నేటితరం వైద్యులకు విజయేందర్ రావు ఆదర్శం.




- విజయేందర్ రావు ఆశయాల సాధనకు కృషి చేయాలి.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 13,** కొత్తగూడెంలో నేటితరం వైద్యులకు విజయేందర్ రావు ఆదర్శమని, ధనార్జనకు కాకుండా వైద్య వృత్తిని ప్రజా సేవగా మలుచుకున్న మహోన్నతవ్యక్తి అని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ నందు శుక్రవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతాప, సంస్మరణ సభలో కూనంనేని మాట్లాడారు. నగరాల కు, పెద్ద పట్టణాలకే పరిమితమై వైద్య వృత్తిని వ్యాపారంగా మార్చుకుంటున్న పరిస్థితిలో అందుకు బిన్నంగా కొత్తగూడెం పట్టణంలో వైద్యశాలను ప్రారంభించి పట్టణ ప్రజలకే కాకుండా మారుమూల ఏజెన్సీ ప్రజలకు వైద్య సేవలు అందించి ప్రజా వైద్యుడిగా పేరుతెచ్చుకున్నారని కొనియాడారు. రోటరీ క్లబ్ భాద్యుడిగా విధులు నిర్వహించి పేదలకు విద్య, వైద్యం, గ్రామీణప్రతాల ప్రజలకు మౌలిక వసతులు కల్పించారని అన్నారు. ప్రజాసేవకు అంకితమై పనిచేసేవారు అరుదుగా ఉంటారని అలాంటివారిలో విజయేందర్ రావు ప్రముఖుడని అన్నారు. అయన ఆశయాలకు ముందుకు తీసుకెళ్లేందుకు వైద్యులు, పట్టణ ప్రముఖులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, పలువురు వైద్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో ఎమ్మెల్యే బీర్ల కార్యాలయం లో పూజలు

**సికే న్యూస్ యాదగిరిగుట్ట (మధు ) సెప్టెంబర్ 13 :** యాదగిరిగుట్టలోని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కార్యాలయంలో వినాయకుడి వద్ద పూజలు జరిగాయి. పీఆర్ఓ ఆది మూలం సురేష్ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వినాయకుడిని కోరకున్నారు. ఈ పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వ్యక్తిగత సహాయకులు ఉపేందర్. రమేశ్. సంతోశ్.కూమార్ పాల్గొన్నారు.



# ముగిసిన హై స్కూల్ మండల స్థాయి క్రీడా పోటీలు



**సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గం బాదావత్ హాథిరాం నాయక్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీల ముగింపు కార్యక్రమం... జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా..తహసిల్దార్ స్వాతి బిందు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు చదువు, క్రమశిక్షణతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు పెండ్యాల ప్రసాద్ రావు, పలువురు అతిథులు, ప్రముఖులతో పాటు పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ కాలనీలో వినాయకుని మండపం వద్ద అన్నదాన కార్యక్రమం

ముఖ్యఅతిథిగా హాజీరైన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు జమ్రుద్ ఖాన్



**సి కే న్యూస్ : సెప్టెంబర్ 13:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణంలోని 15వ వార్డు శ్రీనివాస్ కాలనీలో శ్రీకాంత్, మల్లేష్ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజీరైన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు జమ్రుత్ ఖాన్ అందరికీ తన చేతుల మీదగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జంగం యాదగిరి,వుద్దే కుమార్, సురేష్, గణేష్, మను, లింగం, పులిందర్ రెడ్డి, శ్రీరామ్,ఆంజనేయులు, మల్లేష్ యాదవ్ , నాని,నవీన్ యాదవ్,భాస్కర్, వీను, బబ్లు, సాయి, మహేష్ మరియు శ్రీనివాస్ కాలనీవాసులు,యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోదుగు. ముత్తమ్మ దసదిన కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించిన

జూలూరుపాడు మండల పార్టీ కాంగ్రెస్ నాయకులులి



**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జులూరుపాడు గ్రామంలో మోదుగు.గోవర్ధన్ గతల్లిగారైన మోదుగు. ముత్తమ్మ . దశ దిన కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులు అర్పించి దుక్క సాగరంలో ఉన్న వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించి వారి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్. మంగీలాల్ నాయక్ ఉద్యమకారులు వేల్పుల. నర్సింహారావు, యల్లంకి. చిన నాగేశ్వర రావు, పోతురాజు. నాగరాజు, మోదుగు. రామకృష్ణ, ప్రముఖ గాయకులు సిద్దెల. రవిమంద. నర్సింహారావు, మంద. సురేష్, పోతురాజు. నర్సింహారావు, దేవేందర్, వేల్పుల. ముకేశ్ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి.



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్ డిమాండ్

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

శుక్రవారంజిల్లా కేంద్రంలో రహదారి బంగ్లా లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిత్యం వార్త సేకరణలో భాగంగా వర్కింగ్ జర్నలిస్ట్ లు ప్రమాదాలకు మరియు అనారోగ్యబారిన పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి వర్కింగ్ జర్నలిస్టులకు కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్యం అందించాలని మరియు అనారోగ్యంతో లేదా ప్రమాదాల ద్వారాలకు మృతి చెందితే వారి కుటుంబానికి రూ.25 ఎక్సగ్రెషియో ఇవ్వాలని, కుటుంబం లో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టి జె యు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్, జి.శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు జి.సత్యనారాయణ,పి రమేష్ పాల్గొన్నారు

### సేవాగుణం చాటుకున్న యువనేత సందీప్
### - మిత్రుల సహకారంతో కొత్తపల్లి దారి గుంతలు పూడ్చివేత



**సీకే న్యూస్, ధర్మసాగర్:** బీజేపీ ధర్మసాగర్ మండల ప్రధాన కార్యదర్శి కొంగంటి సందీప్ తన సేవాగుణాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని దేవునూర్ గ్రామం నుంచి కొత్తపల్లికి వెళ్లే మార్గం గుంతలతో ఇబ్బందికరంగా మారింది. ఈ దారి గుండా వెళ్లే వాహనదారులు, గ్రామస్తులు, రైతులు ఇబ్బందులు పడుతున్న సంగతిని గుర్తించిన సందీప్.. దారి బాగు చేయడానికి పూనుకున్నారు. రవాణా మార్గం సరిగా లేకపోతే ప్రమాదాలు జరిగే అవకాశముంటుందని భావించిన యువనేత.. కంకర, చిప్స్‌తో శుక్రవారం గుంతలను పూడ్చి వేయించారు. దారి బాగుకు రైతులు పకిడే రాజు, గుండెకారి వంశీ సహకరించారని, తిమ్మాపురం నాగేష్, సంగెకారి యువరాజు,సంగెకారి హరికృష్ణ, వలిగే సాంబశివరావు ఉచితంగా ట్రాక్టర్లు పెట్టారని సందీప్ వెల్లడించారు. గుంతలమయంగా ఉన్న కొత్తపల్లి మార్గాన్ని బాగు చేసిన యువనేత సందీప్‌ను ఈ సందర్భంగా గ్రామస్తులు పలువురు అభినందించారు.

## ఇన్చార్జి ఎంపీడీవో గా బాణాల శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య సెప్టెంబర్ 13:**మఠంపల్లి మండల ఎంపీడీవోగా బాణాల శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్చార్జి ఎంపీడీవో గా ఉన్న జి హరి సింగ్ నేరేడుచర్ల కు వారి యధా స్థానానికి వెళ్లారు.

## అన్న దానం మహా దానం

- అన్నదాన కార్యక్రమంలో భారులు తీరిన జనం
- అన్నదానం నిర్వాహకులను అభినందించిన ప్రజలు





**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య సెప్టెంబర్ 13:**మఠంపల్లి మండల కేంద్రంలోని సాయినాథ్ కాలనీలో గణేష్ నవరాత్రుల సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వివిధ రకాల వంటలతో అన్నదానం నిర్వహించారు. యొక్క అన్నదాన కార్యక్రమానికి సుమారుగా 1500 మంది మహిళలు పురుషులు గణేశుని దర్శించుకుని చక్కగా బారులు తీరి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ యొక్క అన్నదాన కార్యక్రమ నిర్వాహకులను విచ్చేసిన పలువురు మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధిగా తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి అన్న దానం చేసిన నిర్వాహకులను పలువురు అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు వివిధ పార్టీల నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రెడ్డి పరివార్ సంఘం ఆధ్వర్యంలో లంబోదరునికి కుంకుమ పూజ



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య సెప్టెంబర్ 13:**మఠంపల్లి మండల కేంద్రంలో లోని గణేష్ నవరాత్రుల సందర్భంగా రెడ్డి పరివార్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ ఉత్సవంలో భాగంగా మహిళలు భక్తిశ్రద్ధలతో లంబోదరునికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు సుమంగళి గా ఉండాలని గౌరమ్మని కోరుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో విగ్రహ ఉత్సవ కమిటీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

# విప్లవ వీరుని నిర్జీవ శరీరం సైతం ప్రజా శ్రేయస్సుకు అంకితం అవ్వడం గర్వకారణం



**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 13:** సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ సిపిఎం మండల కార్యదర్శి ధూపటి వెంకటేష్ లు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ఢిల్లీలోని ఎయిమ్స్‌లో 2024 సెప్టెంబరు 12న తుదిశ్వాస విడిచారని అన్నారు

72 ఏళ్ల వయసుగల సీతారాం ఏచూరి శ్వాసకోశ ఇన్ఫెక్షన్ కారణంగా ఆగస్టు 19న ఆసుపత్రిలో చేరారు. గత కొన్ని రోజుల నుంచి ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తూ వస్తోంది. వైద్యులు ఆయనకు వెంటిలేటర్ అమర్చి చికిత్స అందిస్తున్నారు. అయినా, పరిస్థతి విషమించడంతో ఆయన కన్నుమూసారు.

1952 ఆగస్టు 12 న జన్మించిన విశాఖపట్నంలో జరిగిన సీపీఎం జాతీయ మహాసభల్లో ఆయన పార్టీ ఐదో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. సీనియర్ కామ్రేడ్ ఎస్.రామచంద్రన్ పిళ్లై పోటీ నుంచి వైదొలగటంతో సీతారాం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

సీతారాం ఏచూరి విద్యాభ్యాసమంతా దిల్లీలోనే సాగింది. దిల్లీ ఎస్టేట్ స్కూల్లో పాఠశాల విద్య అభ్యసించారు. సీబీఎస్‌ఈ పరీక్షలో జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు సాధించారు. సెయింట్ స్టీఫెన్ కళాశాలలో బీఏ(ఆనర్స్) ఆర్థికశాస్త్రం, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో ఎంఏ ఆర్థికశాస్త్రంలో పట్టా పొందారు. డిగ్రీ, పీజీ విప్లవ వీరుని నిర్జీవ శరీరం సైతం ప్రజా శ్రేయస్సుకు అంకితం అవ్వడం గర్వకారణం

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి సిపిఎం ఆలేరు పట్టణ మండల కమిటీల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులు

సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ సిపిఎం మండల కార్యదర్శి ధూపటి వెంకటేష్ లు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ఢిల్లీలోని ఎయిమ్స్‌లో 2024 సెప్టెంబరు 12న తుదిశ్వాస విడిచారని అన్నారు

72 ఏళ్ల వయసుగల సీతారాం ఏచూరి శ్వాసకోశ ఇన్ఫెక్షన్ కారణంగా ఆగస్టు 19న ఆసుపత్రిలో చేరినప్పటికీ గత కొన్ని రోజుల నుంచి ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తూ వచ్చిందని. వైద్యులు ఆయనకు వెంటిలేటర్ అమర్చి చికిత్స అందిస్తున్నారు. అయినా, పరిస్థతి విషమించడంతో ఆయన 12 మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో విశ్వాస విడిచినట్లుగా వైద్యులు తెలిపారు

1952 ఆగస్టు 12 న జన్మించిన ఏచూరి గారు విశాఖపట్నంలో జరిగిన సీపీఎం జాతీయ మహాసభల్లో ఆయన పార్టీ ఐదో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. సీనియర్ కామ్రేడ్ ఎస్.రామచంద్రన్ పిళ్లై పోటీ నుంచి వైదొలగటంతో సీతారాం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

సీతారాం ఏచూరి విద్యాభ్యాసమంతా దిల్లీలోనే సాగింది. దిల్లీ ఎస్టేట్ స్కూల్లో పాఠశాల విద్య అభ్యసించారు. సీబీఎస్‌ఈ పరీక్షలో జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు సాధించారు. సెయింట్ స్టీఫెన్ కళాశాలలో బీఏ(ఆనర్స్) ఆర్థికశాస్త్రం, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో ఎంఏ ఆర్థికశాస్త్రంలో పట్టా పొందారు. డిగ్రీ, పీజీ రెండింటిలోనూ ప్రథమ శ్రేణిలోనే ఉత్తీర్ణులయ్యారు. జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికలలో ఎస్ఎఫ్ఐ నుండి మూడుసార్లు విజయం సాధించి దేశవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ని బలమైన విద్యార్థి సంఘంగా నిలిపారని అన్నారు 1975లో దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అరెస్టయి జైలు జీవితం గడిపారని రాజ్యసభ సభ్యునిగా ఉత్తమ పార్లమెంటేరియన్ గా మన్ననలు పొందారని అన్నారు తన మరణాంతరం నిర్జీవ శరీరాన్ని సైతం ప్రజా శ్రేయస్సు కోసం మెడికల్ కాలేజీకి అప్పజెప్పనున్నట్లు వారు తెలిపారు


ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ మోరిగాడి చంద్రశేఖర్ సిఐటియు నాయకులు మోరిగాడి రమేష్ వడ్డేమాన్ బాలరాజు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జూకంటి పౌలు ఘనగాని మల్లేష్

మోరీగాడి అజయ్ డివైఎఫ్ఐ నాయకులు బోనగిరి గణేష్ మాదాని నవీన్ రైతు సంఘం నాయకులు మోడీగారి అశోక్ ఘనగాని రాజు డ్రైవర్ సిద్ధులు చెక్క పరశురాములు బోడ వెంకటయ్య యాసారపు ప్రసాద్ బర్ల సిద్దులు కటకం సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు నెహ్రూ యూనివర్సిటీ జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికలలో ఎస్ఎఫ్ఐ నుండి విజయం దేశవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ని బలమైన విద్యార్థి సంఘంగా నిలిపారని అన్నారు 1975లో దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అరెస్టయి జైలు జీవితం గడిపారని రాజ్యసభ సభ్యునిగా ఉత్తమ పార్లమెంటేరియన్ గా మన్ననలు పొందారని అన్నారు మన నుంచి అనంతరం నిర్జీవ శరీరాన్ని సైతం ప్రజా శ్రేయస్సు కోసం మెడికల్ కాలేజీకి అప్పజెప్పనున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ మోరిగాడి చంద్రశేఖర్ సిఐటియు నాయకులు మోరిగాడి రమేష్ వడ్డేమాన్ బాలరాజు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జూకంటి పౌలు ఘనగాని మల్లేష్

మోరీగాడి అజయ్ డివైఎఫ్ఐ నాయకులు బోనగిరి గణేష్ మాదాని నవీన్ రైతు సంఘం నాయకులు మోడీగారి అశోక్ ఘనగాని రాజు డ్రైవర్ సిద్ధులు చెక్క పరశురాములు బోడ వెంకటయ్య యాసారపు ప్రసాద్ బర్ల సిద్దులు కటకం సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మీనరసింహస్వామి వారికి ఇత్తడి కళ్యాణ రాజ సింహాసనం బహుకరణ





**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య సెప్టెంబర్ 13:**శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రం నందు శుక్రవారం మిర్యాలగూడ వాస్తవ్యులు ప్రవీణ్ కుమార్ మేఘన దంపతులు తండ్రి రత్నాచారి పుష్పాంజలి వారలు 1,50,000/- విలువగల శ్రీ స్వామి వారికి ఇత్తడి తొడుగు కళ్యాణ రాజ సింహాసనం చేయించినారు. ఇట్టి రాజ సింహాసనమును దేవస్థాన అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు, విజయకుమార్ మరియు కార్యనిర్వహణాధికారి సిరికొండ నవీన్ వార్ల సమక్షంలో శ్రీ స్వామివారికి సమర్పించినారు. ఇట్టి కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## యాదాద్రి. శ్రీ ఆండాళ్ అమ్మవారికిప్రత్యేకపూజలు

**సికే న్యూస్ యాదగిరిగిట్ట (మధు ) సెప్టెంబర్ 13**

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో శుక్రవారం సాయంత్రం అద్దాల మండపంలో ఊంజిల్ సేవ కోలాహలంగా నర్వహించారు. ఆలయ ముఖమండపంలో మొదలుగా శ్రీ మన్యు సూక్త పారాయణం జరిపి. సాయంత్రం అమ్మ వారిని తిరు వీధుల గుండా ఊరేగించి.మంగళ నిరాజనాలు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్య లో పాల్గోనే మొక్కులు చెల్లించుకున్నారు.



## భక్తి శ్రద్దాలతో కుంకుమార్చన పూజ కార్యక్రమం



**కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ,సెప్టెంబర్ 13,**టేకులపల్లి మండల కేంద్రం లోని బోడు ఎక్స్ రోడ్ సెంటర్ లోని మండపం వద్ద గణేష్ ఉత్సవ కమిటీ ఎక్స్ రోడ్ టేకులపల్లి ఆధ్వర్యంలో శుక్రవారం గణపతి కి ఘనంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలు భక్తి శ్రద్దలతో అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమర్చన పూజా నిర్వహించడం జరిగింది. మహిళలు సుమంగళి గా ఉండాలని గౌరమ్మ కి పూజలు చేశారు

ఆచార్యులు అజయ్ సాయి చక్రి కుంకుమ అర్చన పూజ మహిమలు చక్కగా మహిళలకు వివరించడం జరిగింది. పూజలు ఘనంగా జరిపించారు.

## ఆరుగురు డైరెక్టర్లను గెలిపించుకొని సత్తా చాటి న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**సికే న్యూస్ యాదగిరిగుట్ట (మధు ) సెప్టెంబర్ 13**

ఓట్లు వేసి గెలిపించిన పాల ఉత్పత్తిదారుల చైర్మన్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఉమ్మడి నల్లగొండ-రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం మధర్ డైరీ నర్మూల్ పాలక వర్గం ఎన్నికల్లో.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బలపరిచిన ఆరుగురు అభ్యర్థులు భారీ మెజార్టీతో డైరెక్టర్లుగా గెలిచారు.

ఈ సందర్భంగా హయత్ నగర్ మదర్ డైరీ వద్ద,ఉమ్మడి నల్లగొండ,రంగారెడ్డి,ఆలేరు నియోజకవర్గల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,పాల ఉత్పత్తిదారుల చైర్మన్ల సంబరాలు అంబరాన్ని అంటాయి..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బలపరిచిన అభ్యర్థుల్లో గెలిచిన ఆరుగురు డైరెక్టర్లు. గుడిపాటి మధుసూదన్ రెడ్డి, కల్లేపల్లి శ్రీశైలం, పుప్పాల నర్సింహులు,బత్తుల నరేందర్ రెడ్డి,రుద్రాల నరసింహారెడ్డి, మండలి జంగయ్య,

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీబీర్ల ఐలయ్య మాట్లాడుతూ. ఉమ్మడినల్లగొండ -రంగారెడ్డి మదర్ డైరీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆరుగురు అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు పాల ఉత్పత్తిదారుల చైర్మన్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గెలిచిన ఆరుగురు డైరెక్టర్లకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ ఎన్నికలకు సహకరించిన ఉమ్మడి నల్లగొండ గౌరవ మంత్రులకు,ఎమ్మెల్యేలకు,ఎంపీ గార్లకు,ఎమ్మెల్సిలకు, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు,మండల,పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లకు, ప్రజాప్రతినిధులకు, తదితరులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# టాక్సిక్: కేజీఎఫ్ రాఖీభాయ్ కంటే పవర్‌ఫుల్?



కేజీఎఫ్ చిత్రంతో ఓవర్ నైట్ సంచలనంగా మారాడు యష్. అతడు పాన్ ఇండియన్ స్టార్‌గా ఎదిగాడు. కన్నడ రంగం నుంచి 1000 కోట్ల క్లబ్ లో చేరిన ఏకైక హీరోగా రికార్డులకెక్కాడు. బంగారు గనుల మాఫియాతో పోరాడే గట్స్ ఉన్న గ్యాంగ్ స్టర్ గా నటించి మెప్పించాడు. యష్ ఇందులో స్టైలిష్ గ్యాంగ్ స్టర్ గా మెప్పించాడు. కేజీఎఫ్ - కేజీఎఫ్ 2 చిత్రాలు రెండూ కలుపుకుని సుమారు 1400 కోట్లు వసూలు చేయడం ఒక సంచలనం. అయితే కేజీఎఫ్ 2 తర్వాత మరో సినిమా చేయడానికి యష్ సుదీర్ఘ సమయం తీసుకున్నాడు. ఆ తర్వాత %-%టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్%-% సినిమాని ప్రారంభించాడు. ఇది పీరియాడికల్ డ్రామా. ప్రఖ్యాత దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇది 1940ల నేపథ్యంలో సాగే కథాంశంతో రూపొందుతోంది. ఇందులో భారీ తారాగణం నటిస్తున్నారు. ఆసక్తికరంగా ఇందులో ఉద్వేగం రేకెత్తించే స్త్రీ పాత్రలు యష్ జీవితంలోకి ప్రవేశిస్తాయని తెలిసింది. కియారా అద్వానీ, నయనతార, తారా సుతారియా, హుమా ఖురేషి వైవిధ్యమైన పాత్రలను పోషించడానికి ఎంపికయ్యారు. %యూశ్రీంశీ =ఘుం% - ఆరోపణలు ఎదుర్కొన్న వారంతా గెటౌట్! ఈ సినిమా కథాంశం ఏంటో తెలుసుకోవాలనే కుతూహలం పరిశ్రమ వ్యక్తులు, అభిమానులకు ఉంది. తాజాగా అందిన లీక్ ప్రకారం యష్ ఇందులో భీకరమైన గ్యాంగ్ స్టర్ అని తెలిసింది. కథాంశంలో చాలా కిక్ ఉంటుందట. టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్ డ్రగ్ మాఫియా చీకటి కోణాన్ని బహిర్గతం చేస్తుంది. ఈ చిత్రం ఒక ప్రమాదకరమైన ప్రపంచాన్ని పరిశోధించేలా చేస్తుంది. ప్రత్యేకంగా 1940ల నుండి 1970ల వరకు మాఫియా ఏలుబడి ఎలా సాగిందన్నది తెరపై చూపిస్తున్నారు. యష్ తన మునుపటి పాత్రలకు పూర్తి భిన్నంగా స్టైలిష్ గ్యాంగ్‌స్టర్‌గా కనిపిస్తాడని లీక్ అందింది. ఆసక్తికరంగా కేజీఎఫ్ చిత్రంలోను అతడు గ్యాంగ్ స్టర్. దానికంటే భిన్నంగా ఎలా కనిపిస్తాడు? అంటే... కేజీఎఫ్ రాఖీభాయ్ కంటే పవర్‌ఫుల్ గా కనిపిస్తాడని కూడా లీక్ అందుతోంది. %యూశ్రీంశీ =ఘుం% - కుమారుడు వచ్చిన ఆనందంలో స్టార్ ప్లేయర్! 1000 మందితో భారీ షూట్: ఆసక్తికరంగా యష్ నటించిన %-%టాక్సిక్%-% షూటింగ్ బెంగళూరులో 1000 మంది సిబ్బందితో ప్రారంభమైంది. 1940-1970లను ప్రతిబింబించేలా భారీ సెట్ లను ఇక్కడ పునఃసృష్టించారు. మిడ్-డే కథనం ప్రకారం.. బెంగళూరు శివార్లలో నిర్మించిన 20 ఎకరాల్లో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ సినిమాకి ఉపయోగించే కాస్ట్యూమ్స్ సహా ప్రతిదీ ఆసక్తిని కలిగిస్తాయని తెలిసింది. నయనతార ఇందులో యష్ కి సోదరిగా కనిపిస్తారని కూడా గుసగుసల వినిపిస్తున్నాయి. అయితే కియరా అద్వానీ అతడి ప్రియురాలిగా నటిస్తుంది. ఇక ప్రొడక్షన్ డిజైన్ బృందం 1940లకి ప్రపంచ ప్రామాణికతను సృష్టించింది. టీమ్ శరవేగంగా పని చేస్తోంది. గీతు మోహన్ వేగంగా పని చేస్తున్నారు. యష్ నటించిన చాలా కీలకమైన భాగాలను ఇప్పటికే చిత్రీకరించగా, ఆమె కియారా అద్వానీ, నయనతార, తారా సుతారియా, హుమా ఖురేషీలతో కొన్ని సన్నివేశాలను కూడా రూపొందించారని తెలిసింది. %యూశ్రీంశీ =ఘుం% - బాలీవుడ్ చిత్రాల్లో హిందూ వ్యతిరేకతకు కారణం? దర్శకురాలి విజన్ కి తగ్గట్టు పాత్రలకు జీవం పోయడానికి నిర్మాణ బృందం 1000 మంది సభ్యులతో కూడిన సిబ్బందిని ఒక చోటికి తెచ్చారని తెలుస్తోంది. అదనంగా 450 మంది నటీనటులు సెట్లో ఉన్నారు. 300 మంది విదేశీ సహాయ నటులు కీలక సన్నివేశం కోసం తారాగణంలో చేరారు. ఒక సోర్స్ ప్రకారం.. గీతూ ఈ షెడ్యూల్‌లో అడపాదడపా షూటింగ్ (తక్కువ చిత్రాలు చేసేవారు) చేస్తున్న 450 మంది నటీనటులను ఎంపిక చేయడం ఒక ఎత్తుగడ. కీలకమైన సన్నివేశం కోసం దాదాపు 300 మంది విదేశీ సహాయ నటులను పిలిచారు. షూటింగ్‌లో కొంత భాగం అవుట్‌డోర్‌లో జరుగుతోంది. భారీ వర్షం కారణంగా చిత్రీకరణ చాలాసార్లు నిలిపివేయవలసి వచ్చింది. కానీ తారాగణం, సిబ్బంది పూర్తిగా నిబద్ధతతో ఉన్నారు. చాలాసార్లు రాత్రంతా షూట్ చేస్తున్నారు.

## సాధారణ శైలిలో కేతిక యొక్క అద్భుతమైన స్నాప్‌షాట్‌లు



## కాల్విన్ క్లీన్ లోదుస్తుల లో దిశా పటానీ స్టన్స్



# డిస్కషన్ అంతా అనుపమ బ్లౌజ్ గురించే!



అనుపమ పరమేశ్వరన్.. అతి తక్కువ సమయంలోనే క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది ఈ మలయాళ కుట్టి. తెలుగుతోపాటు తమిళం, మలయాళం భాషల్లో మంచి ఫ్యాన్ బేస్ ను సొంతం చేసుకుంది. వరుసగా చిత్రాలు చేస్తూ సినీ ప్రియులను అలరిస్తోంది. ఇటీవల స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డతో కలిసి టిల్లు స్క్వేర్ తో వచ్చి సూపర్ హిట్ కొట్టేసింది. ఆ మూవీలో లిల్లీ పాత్రలో కనిపించి తన కెమిస్ట్రీ, యాక్టింగ్ తో ఆకట్టుకుంది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్ సమయంలో అనుపమ పరమేశ్వరన్ పై విపరీతంగా ట్రోల్స్ వచ్చాయి. బోల్డ్ రోల్ ఎందుకు చేసిందన్న ప్రశ్నలతో తెగ ట్రోల్ చేశారు నెటిజన్లు. చివరకు బాగా ఫీలై ప్రీ రిలీజ్ ఈవెంట్ కు హాజరుకాలేదు. ఇక మూవీ రిలీజ్ అయ్యాక.. ఆమె యాక్టింగ్ పై ప్రశంసలు కురుస్తున్నాయి. సినిమాలో మొదట్లో రొమాన్స్ డోస్ కాస్త ఎక్కువే ఉన్నప్పటికీ.. క్రమంగా తనలోని షేడ్స్ తో అలరించింది అనుపమ. ఇప్పటికే చేతి నిండా ప్రాజెక్టులతో ఉన్న అనుపమకు ఈ సినిమా మరింత ఊపునిచ్చింది. ఇకపై క్యారెక్టర్ డిమాండ్ చేస్తే గ్లామర్ షో చేయడానికి సిద్ధం అన్నట్లు హింట్ ఇచ్చింది. కొన్ని నెలలుగా సరైన హిట్ లేని అమ్మడులో ఈ మూవీ మంచి జోష్ నింపింది. ప్రస్తుతం ప్రవీణ్ కంద్రేగులతో కలిసి పరదా చిత్రానికి గాను వర్క్ చేస్తోంది. తెలుగుతో పాటు తమిళ సినిమాల్లో నటిస్తోంది. వచ్చిన ప్రతి అవకాశాన్ని అందుకుంటూ దూసుకుపోతోంది.

ఓ వైపు సినిమాల్లో ఎంత బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాలో కూడా తన అభిమానులతో ఎప్పుడూ టచ్ లో ఉంటోంది. మోడ్రన్ తో పాటు ట్రెడిషనల్ ఔట్ ఫిట్స్ లో గ్లామర్ షో చేస్తుంటోంది. రకరకాల చీరల్లో అందాలు ఆరబోస్తుంటోంది. ఇటీవల టిల్లు స్క్వేర్ ప్రెస్ మీట్ లో కిటికీల జాకెట్ ఉన్న చీరలో మెరిసి.. ఆ రోజు సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా నిలిచింది అనుపమ. ఇప్పుడు మరో ట్రెండీ శారీలో దిగిన పిక్స్ షేర్ చేసింది. నెట్టెడ్ శారీ, స్లీవ్ లెస్ బ్లౌజ్ తో అదిరిపోయే పోజులు ఇచ్చింది అనుపమ. కొంటెగా చూస్తూ ఆకట్టుకుంటోంది. క్రేజీ శారీలో వయ్యారాలు ఒలకబోసింది. ప్రస్తుతం అనుపమ పిక్స్ కు కుర్రాళ్లంతా ఫ్రీజ్ అయిపోతున్నారు. బ్లౌజ్ అదిరిపోయిందని అమ్మాయిలు కూడా కామెంట్లు పెడుతున్నారు. నెటిజన్లంతా అనుపమ.. బ్లౌజ్ కోసమే మాట్లాడుకుంటున్నారు. మొత్తానికి అనుపమ ట్రెండ్ బాగా ఫాలో అవుతుందిగా!!